నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ ఆదివారం 31-3-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి:30 సంచిక:179 పేజీలు:6 వెల: రూ.1/-

చురక

అటూ ఇటూ ఎటుచూసిన
అంతటా వాళ్లేను కదా
నాడు నేడు ఎప్పుడైనా
నేతల దిగజారుడే సదా
ఏపార్టీలో మారనోళ్లు
ఎవరున్నరు సొక్కపోళ్లు
పరస్పరం ఎందుకింక
పరువుపోయె తిట్టుకోళ్లు

-వేల్పుల నారాయణ

రేవంత్ రెడ్డి నివాసం వద్ద ఓ వ్యక్తి ఆత్మహత్య ప్రయత్నం

హైదరాబాద్ మార్చ్ 30 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ నివాసం వద్ద ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం కలకలం రేపింది. అతను ఒంటిపై డీజిల్ పోసుకొని ఆత్మహత్యకు ప్రయత్నించాడు. ముఖ్యమంత్రి తనకు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని అతను ఈ చర్యకు పాల్పడ్డాడు. పోలీసులు అతనిని అడ్డుకొని అదుపులోకి తీసుకున్నారు.కాంగ్రెస్ పార్టీలోకి కొత్తగా వచ్చిన వారందరికీ ప్రాధాన్యం ఇస్తున్నారు.. తన లాంటి కాంగ్రెస్ కార్యకర్తలకు పార్టీలో ప్రాధాన్యత ఇవ్వడం లేదు. అందుకే ఆత్మహత్యాయత్నం చేసినట్లు భూపాలపల్లికి చెందిన కాంగ్రెస్ నేత కృష్ణ సాగర్ పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

కాంగ్రెస్‌లో చేరిన జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

- త్వరలోనే తన తండ్రి కూడా చేరతారన్న విజయలక్ష్మి
- మాజీ ఎమ్మెల్సీ పురాణం సైతం హస్తం నీడలోకి
- క్యూలో ఉన్న సీనియర్ లీడర్ కడియం శ్రీహరి, కావ్య
- రేవంత్‌ని కలిసిన టీడీపీ నాయకురాలు సుహాసిని
- కాంగ్రెస్‌లో చేరవచ్చంటూ ఊహాగానాలు

హైదరాబాద్, మార్చి 30:జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ సీఎంరేవంత్ రెడ్డి సమక్షంలో ఆమె కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి దీపాదాస్ మున్షీ, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కాగా, త్వరలోనే తన తండ్రి కె కెశవరావు కూడా కాంగ్రెస్ లో చేరతారని విజయలక్ష్మి తెలిపారు..

అలాగే ఆదిలాబాద్ జిల్లాలో బీఆర్ఎస్‌కు భారీ షాక్ తగిలింది. మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ ఈరోజు కాంగ్రెస్‌లో చేరారు. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దీపాస్ మున్షీకి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పురాణం సతీష్ కాంగ్రెస్ లో చేరడంలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కీలక పాత్ర పోషించారు. పురాణం సతీష్ మాట్లాడుతూ.. ఉద్యమ కాలం నుంచి కేసీఆర్ వెంటే ఉన్నామన్నారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం స్తంభించిపోయిందన్నారు. బీఆర్ఎస్ ఇంతకాలం బానిస సంకెళ్లలో కూరుకుపోయిందని ఆరోపించారు. కేసీఆర్ చెప్పేవన్నీ అబద్ధాలేనని విమర్శించారు.

తెలంగాణ సంపదను దోచుకున్నారని ధ్వజమెత్తారు. యాదాద్రిలోనూ 400 కోట్ల కుంభకోణం జరిగిందని ఆరోపించారు. రేవంత్ నాయకత్వంలో రాష్ట్రం ముందుకు సాగుతుందని కొనియాడారు. ఆరు హామీలతో ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. కేటీఆర్, హరీష్ రావు తెలంగాణ ప్రజలను పిచ్చివాళ్లని చేశారని విమర్శించారు.

రేవంత్ తో నందమూరి సుహాసిని భేటీ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని దివంగత నందమూరి హరికృష్ణ కూతురు, టీడీపీ నాయకురాలు సుహాసిని కలిశారు. శనివారం ఉదయం రేవంత్ నివాసానికి వెళ్లారు. పుష్పగుచ్ఛం అందించారు. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి సమక్షంలో ఆమె రేవంత్‌తో భేటీ అయ్యారు. లోక్ సభ ఎన్నికల సమయంలో రేవంత్‌ను సుహాసిని కలవడం ఆసక్తికరంగా మారింది. 2018 ఎన్నికల్లో మహాకూటమిలో భాగంగా టీడీపీ తరపున కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి సుహాసిని పోటీ చేశారు. సుహాసిని ప్రస్తుతం తెలంగాణ టీడీపీ ఉపాధ్యక్షురాలిగా ఉన్నారు. కాగా, బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కడియం శ్రీహరి కూడా కాంగ్రెస్ లో చేరబోతున్నారు. కాసేపట్లో కడియం శ్రీహరి, ఆయన కుమార్తె కడియం కావ్య రేవంత్ ను కలిసే అవకాశం ఉంది.

నేడు సూర్యాపేట, నల్లగొండ, జనగామ జిల్లాల్లోని పర్యటించ నున్న కేసీఆర్

-హైదరాబాద్ మార్చ్ 30 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); : సాగునీరు అందక పంటలు ఎండిపోయి, అకాల వర్షాలతో దెబ్బతిని అల్లాడుతున్న రైతాంగానికి ధైర్యాన్ని నూరిపోసేందుకు బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్‌రావు స్వయంగా రంగంలోకి దిగుతున్నారు. ఆదివారం ఆయన నేరుగా రైతుల వద్దకు వెళ్లి, మీకు మేము అండగా ఉంటామన్న భరోసా కల్పించనున్నారు. రేపు సూర్యాపేట, నల్లగొండ, జనగామ జిల్లాల్లోని పలు మండలాల్లో కేసీఆర్ పర్యటించి, ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించనున్నారు.

కేసీఆర్ పర్యటన షెడ్యూల్ ఇదే..

ఆదివారం ఉదయం 8:30 గంటలకు కేసీఆర్ ఎర్రవెల్లి నుంచి జిల్లాల పర్యటనకు రోడ్డు మార్గంలో బయల్దేరుతారు. జనగామ జిల్లాలోని ధరావత్ తండాకు ఉదయం 10:30 గంటలకు చేరుకుంటారు. అక్కడ ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించనున్నారు. 11:30 గంటలకు సూర్యాపేట జిల్లాలోని తుంగతుర్తి మండలం, అర్వపల్లి మండలం, సూర్యాపేట రూరల్ మండలాల్లో పర్యటించి, ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించనున్నారు. మధ్యాహ్నం ఒంటి గంటకు సూర్యాపేట రూరల్ మండలం నుంచి బయల్దేరి.. 1:30 గంటల వరకు సూర్యాపేట నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసుకు చేరుకుంటారు. మధ్యాహ్నం 2 గంటలకు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులోనే లంచ్ చేయనున్నారు. 3 గంటలకు ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 3:30 గంటలకు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు నుంచి నల్లగొండ జిల్లాకు బయల్దేరుతారు. సాయంత్రం 4:30 గంటలకు నిడమనూరు మండలానికి చేరుకుని ఎండిపోయిన పంటలను పరిశీలించనున్నారు. సాయంత్రం 6 గంటలకు నిడమనూరు నుంచి ఎర్రవెల్లికి బయల్దేరనున్నారు. రోడ్డు మార్గం గుండా ప్రయాణించి రాత్రి 7 గంటలకు కేసీఆర్ ఎర్రవెల్లికి చేరుకోనున్నారు.

పీవీ నరసింహారావుకు భారతరత్న.. అవార్డు అందుకున్న కుమారుడు ప్రభాకర్ రావు

న్యూఢిల్లీ, మార్చి 30:ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో భారతరత్న అవార్డుల ప్రదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. పీవీ నరసింహారావు తరపున ఆయన కుమారుడు ప్రభాకర్ రావు.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. చౌదరి చరణ్ సింగ్, కర్పూరీ ఠాకూర్, స్వామినాథన్ కుటుంబ సభ్యులు కూడా భారతరత్న అవార్డు అందుకున్నారు. చరణ్‌సింగ్ తరపున ఆయన మనువడు జయంత్ సింగ్, స్వామినాథన్ తరపున ఆయన కుమార్తె నిత్యా రావు, కర్పూరీ ఠాకూర్ తరపున ఆయన కుమారుడు రామ్‌నాథ్ ఠాకూర్ భారతరత్న అందుకున్నారు. రేపు రాష్ట్రపతి, ప్రధాని మోదీ ఎల్‌కే అద్వానీ ఇంటికి వెళ్లి భారతరత్న అవార్డు ప్రదానం చేయనున్నారు.

పలు రంగాల్లో విశేష కృషి చేసిన ఐదుగురికి ఇటీవలే కేంద్రం భారతరత్న అవార్డులను ప్రకటించిన సంగతి తెలిసిందే. భారత మాజీ ప్రధానులు పీవీ నరసింహారావు, చౌదరి చరణ్ సింగ్, బీజేపీ సీనియర్ నాయకులు ఎల్‌కే అద్వానీ, బీహార్ మాసీ సీఎం కర్పూరీ ఠాకూర్, హరిత విప్లవ పితామహుడు స్వామినాథన్‌కు భారతరత్న ప్రకటించారు.

పాలేరు,ఖమ్మం నియోజకవర్గాల్లో దయాకర్ రెడ్డి పర్యటన

ఖమ్మం, మార్చి 30:(నేటినిజం ప్రతినిధి): పాలేరు, ఖమ్మం నియోజకవర్గాల్లో మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం పర్యటించారు.

పర్యటనలో భాగంగా 59వ డివిజన్ దానవాయిగూడెంలో జరిగిన రామాలయ శంకుస్థాపనలో, ఒకటవ డివిజన్ అంకమ్మతల్లి దేవాలయ పునః ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

ఖమ్మం నగరంలోని ఉషాహరి కన్వెన్షన్ లో జరిగిన ఓణీల అలంకరణ, ధంసలాపురం, ఎస్ఆర్ కన్వెన్షన్, ఎం.ఎన్ కన్వెన్షన్, రఘునాథపాలెం మండలం పుణాణితండాలో, కూసుమంచి మండలం పాలేరులో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని దీవించారు.

కాంగ్రెస్ గ్యారంటీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి- మంత్రి జూపల్లి

మహబూబ్‌నగర్, మార్చి 30:కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాష్ట్ర ఎక్సైజ్ అండ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల, అలంపూర్ నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ స్థాయి కన్వీనర్ల శిక్షణ శిబిరం జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య, ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సంపత్ కుమార్ అధ్వర్యంలో శనివారం గద్వాల జిల్లా కేంద్రంలోని కే.ఎస్.ఇవెంట్ హాల్ లో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఎక్సైజ్ అండ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూలు పార్లమెంటు అభ్యర్థి మల్లు రవి, సిడబ్ల్యుసి మెంబర్ కొప్పుల రాజు, ఏఐసిసి రోహిత్ చౌదరి, ఏఐసిసి సెక్రెటరీ సంపత్ కుమార్, మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్, మాజీ జెడ్పి చైర్మన్ బండారి భాస్కర్, మాజీ ఎంపి మందా జగన్నాథం, మాజీ ఎమ్మెల్యే వి.ఎం.అబ్రహాం, రాష్ట్ర నాయకులు గంజిపేట్ శంకర్, బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, టిపిసిసి పవన్ మలధీ, సంధీష్, సంతోష్ రుద్ర, ఓబీసీ అధ్యక్షుడు సల్లారెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఇసాక్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలన్నారు. నాగర్ కర్నూలు పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవి గెలుపే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పనిచేయాలన్నారు. మోడీ అన్యాయ ప్రభుత్వం నుంచి ప్రజలు విముక్తి కోరుతున్నారన్నారు. మూడు లక్షల మెజార్టీతో పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించుకుందామని, పార్లమెంటు అభ్యర్థి మల్లు రవిని గెలిపించుకుని లోక్ సభకు పంపాలన్నారు. గత 10 సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పూర్తిగా కొందరి వ్యాపారవేత్తల లాభాల పెరుగుదల కోసం దేశాన్ని నడిపిస్తోందని, రైతులు, యువత, మహిళలు, దళిత, ఓబిసి, బహుజన, గిరిజన, మైనారిటీ చిన్న వ్యాపార వేత్తలు దేశంలోని పేదరిలందరికీ అన్యాయం చేస్తుందన్నారు.

కర్ణాటక, తెలంగాణ ఎన్నికలలో చేసిన వాగ్దానాలన్నింటిని అమలు చేయడం ప్రారంభించిందని ప్రముఖులు సూచించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తున్న 5 గ్యారంటీ పథకాలను ప్రజలలోకి తీసుకుని పోవాల్సిన భాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్తపై ఉందని, బూత్ లెవెల్ లో ప్రణాళిక బద్ధంగా ఏజెంట్లు క్షేత్ర స్థాయిలో పని చేస్తే నాగర్‌కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి మల్లు రవిని 3 లక్షలకు పైగా మెజారిటీతో గెలుచుకోవడం ఖాయమని, నేటి నుండి ఓటర్లకు ప్రభుత్వానికి వారధిగా పనిచేయాలని బూత్ లెవెల్ ఏజెంట్లకు అతిథులు ప్రణాళికను దిశానిర్దేశం చేశారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, జెడ్పిటిసిలు, ఎంపిపిలు, ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్ లు, వివిధ స్థాయి తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, బూత్ లెవెల్ కన్వీనర్ల, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

నల్లమద్ది చెట్టు నుంచి ఉప్పొంగిన జలధార

- ఆశ్చర్యపోయిన అటవీశాఖ అధికారులు

పశ్చిమ గోదావరి జిల్లా (పాపికొండలు) మార్చ్ 30 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);; జలధార ధరణి నుంచే కాదు.. చెట్ల నుంచి కూడా ఉప్పొంగుతోంది. చెట్ల నుంచి నీళ్లు ఉప్పొంగడం ఏంటని మీకు అనుమానం రావొచ్చు. కానీ ఇది నిజం. అభయారణ్యాల్లో ఉండే నల్లమద్ది చెట్టు నుంచి జలధార ఉప్పొంగింది. చెట్టు నుంచి ఉబికి వచ్చిన నీళ్లను చూసి అటవీశాఖ అధికారులు ఆశ్చర్యపోయారు. వివరాల్లోకి వెళ్తే.. పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలోని పాపికొండల్లోని కింటుకూరు అటవీ ప్రాంతంలో ఓ నల్లమద్ది చెట్టు నుంచి జలధార ఉప్పొంగుతున్నట్లు అటవీశాఖ అధికారులు గుర్తించారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు చేరవేశారు. దీంతో ఉన్నతాధికారుల సమక్షంలో నల్లమద్ది చెట్టుకు గొడ్డలితో రంధ్రం చేయగా, నీళ్లు ఉబికివచ్చాయి. ఈ దృశ్యాన్ని అధికారులు తమ కెమెరాల్లో బంధించారు. ఇక ఈ నల్లమద్ది వృక్షం నుంచి సుమారు 20 లీటర్ల వరకు నీళ్లు వస్తాయని అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.

ఓపిక పట్టండి.. భవిష్యత్తు మనదే.. బీఆర్ఎస్ కార్యకర్తలతో హరీశ్‌రావు

హైదరాబాద్, మార్చి 30: కష్టకాలంలో పార్టీని విడిచిపెట్టిన వాళ్లను ఎట్టిపరిస్థితుల్లోనూ తిరిగి తీసుకోమని మాజీ మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. ఇది పార్టీ తీసుకున్న నిర్ణయమని.. మనకు నష్టం చేసిన వాళ్లను వదిలిపెట్టేది లేదని తెలిపారు. లెక్కలు రాస్తున్నామని.. వడ్డీతో సహా తీర్చుకుంటామని అన్నారు. భవిష్యత్తు మనదేనని.. మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని తెలిపారు. అప్పటిదాకా ఓపిక పట్టాలని సూచించారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలు, పార్టీ ప్రజాప్రతినిధుల సమావేశం శామీర్‌పేటలోని అరణ్య అతిథి గృహంలో జరిగింది.

ఈ సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. కే కేశవరావుకు ఏం తక్కువ చేశాం.. రాజ్యసభ పదవి ఇచ్చాం.. ఆయన కుమార్తెకు జీహెచ్ఎంసీ మేయర్ పదవి.. కుమారుడికి చైర్మన్ పదవి ఇచ్చామని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ చేసింది ఏమీ లేదని విమర్శించారు. అన్ని ఉద్దెర పథకాలు మొదలుపెట్టి ప్రజలను మభ్యపెట్టాలని చూస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల వల్ల వలు సంస్థలు దివాళా తీస్తున్నాయని చెప్పారు. ఎన్నికల ముందు అమలు కాని హామీలు ఇచ్చి ఇప్పుడు ఎందుకు అమలు చేయడం లేదని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు నిలదీశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రాష్ట్రంలో కరువు వచ్చిందని హరీశ్‌రావు అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఎలా ఉండే.. ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎలా ఉందో ఒక్కసారి ప్రజలు ఆలోచన చేయాలని సూచించారు. వచ్చిపోయే కరెంటుతో మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయని అన్నారు. వడగండ్ల వాన వచ్చిన నష్టం జరిగితే కనీసం ఓదార్చడానికి సైతం ముఖ్యమంత్రి, మంత్రులకు తీరిక లేదని విమర్శించారు. దీన్నిబట్టే రైతులు అంటే ఈ ప్రభుత్వానికి ఎంత ప్రేమ ఉందో అర్థం చేసుకోవాలని సూచించారు. కొత్త పనులు మంజూరు చేయరు గానీ.. గతంలో మంజూరు చేసి జరుగుతున్న పనులను రద్దు చేయడం ఈ సీఎంకే చెల్లిందని హరీశ్‌రావు విమర్శించారు. సిద్దిపేట జిల్లాలో రూ.150 కోట్ల విలువైన పనులు రద్దయినట్లు తెలిపారు. ఇలాంటి వాళ్లు ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడగడానికి వస్తున్నారని మండిపడ్డారు. రద్దు చేసిన పనులపై గ్రామాల్లో చర్చపెట్టి ప్రజలు వివరించాలని అన్నారు. తమ ప్రాణం అడ్డుపెట్టి అయినా కార్యకర్తల వెంట ఉంటామని భరోసా ఇచ్చారు.భూకబ్జాలు చేసిన వారు మాత్రమే పార్టీ మారుతున్నారని హరీశ్‌రావు విమర్శించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న ఈ పదేండ్లలో ఎవరినీ వేధించలేదని ఆయన తెలిపారు. కేసీఆర్ రాష్ట్ర గౌరవాన్ని నిలబెటారని అన్నారు. 50 ఏండ్లలో జరగని అభివృద్ధిని పదేండ్లలో చేసి చూపించిన నేత కేసీఆర్ అని కొనియాడారు.

సీతారామచంద్రస్వామి దేవస్థాన శంకుస్థాపనలో పాల్గొన్న తాండ్ర వినోద్ రావు

ఖమ్మం, మార్చి 30:(నేటినిజం డివిజన్ దానవాయిగూడెంలో శ్రీ సీతా ప్రతినిధి): ఖమ్మం నగరం 59వ రామచంద్రస్వామి దేవస్థాన శంకుస్థాపన కార్యక్రమంలో శాస్త్రోత్పంగా భూమి పూజ నిర్వహించిన ఖమ్మం భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ఈ కార్యక్రమంలో బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, దొంగల సత్యనారాయణ, దుద్దుకురి వెంకటేశ్వర్లు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షురాలు మంద సరస్వతి, అనంత ఉపేందర్, నాగేశ్వరరావు, 59వ డివిజన్ రామాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేటి కందం- నేటికీ అందం

రోజా కుసుమము మాదిరి
తాజా వాసనలతోడ తనరగ-ప్రీతిన్
రాజస్థాన్ అవతరణను
నాజూకుగ జరుపవలయు నతశతములతోన్

(30-3-1949 రాజస్థాన్ రాష్ట్రావతరణ దినోత్సవం)

-రాధశ్రీ
సెల్:9494481210

ఉత్తర భారతంలో గణనీయంగా పెరుగుతున్నా ఉష్ణోగ్రతలు

- గత 4 సీజన్ల కంటే 4 శాతం అధికంగా ఉష్ణోగ్రతలు నమోదు

న్యూఢిల్లీ మార్చ్ 30 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: దేశ రాజధాని సహా ఉత్తర భారతంలో ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరుగుతున్నాయి. గత 4 సీజన్ల కంటే 4 శాతం అధికంగా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు భారత వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ సీజన్‌లో ఇవాళ ఉదయం 21 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. 37 నుంచి 40 డిగ్రీల వరకు అత్యధిక ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశం ఉంది. శనివారం ఉదయం 8:30 గంటలకు గాలిలో తేమ 64 శాతం వరకు నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు.ఇక తెలంగాణ వ్యాప్తంగా కూడా ఎండలు దంచికొడుతున్నాయి. సాధారణం కంటే అధికంగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో 40 డిగ్రీల దాకా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతో జనాలు బయటకు వెళ్లాలంటేనే భయపడిపోతున్నారు. ఉక్కపోత కూడా అధికమవడంతో జనాలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఉదయం , సాయంత్రం సమయాల్లోనే ఇంట్లో నుంచి బయటకు వెళ్లాలని వాతావరణ శాఖ అధికారులు సూచిస్తున్నారు.

కాంగ్రెస్‌లో చేరడానికి సన్నాహాలు నందమూరి సుహాసిని

హైదరాబాద్ మార్చ్ 30 (ఎక్స్ ప్రెస్ న్యూ స్): తెలంగాణ కాంగ్రెస్‌లో చేరికలు ఎలా ఉన్నాయో ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. అటు కారు దిగడం.. ఇటు కాషాయ పార్టీకి గుడ్ బై చెప్పేసి ఒకొక్కరుగా హస్తం గూటికి చేరిపోతున్నారు. సిట్టింగ్ ఎంపీలు, ఎమ్మెల్యేలు.. ఎంపీ అభ్యర్థులుగా ప్రకటన తర్వాత కూడా కాంగ్రెస్‌లో చేరిపోతుండటం గమనార్హం. శనివారం ఒక్కరోజే జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్‌తో పాటు పలువురు ముఖ్యనేతలు బీఆర్ఎస్‌కు బై బై చెప్పేసి కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. మరోవైపు హైదరాబాద్‌కు చెందిన ఐదుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సైతం హస్తం గూటికి రావడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలియవచ్చింది. ఇదే క్రమంలో నందమూరి సుహాసిని కూడా కాంగ్రెస్‌లో చేరడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిసింది. శనివారం నాడు సీఎం రేవంత్ రెడ్డితో మర్యాదపూర్వకంగా వెళ్లి కలిశారు. తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జీ దీపాదాస్ మున్షీ, రేవంత్‌కు సుహాసిని పుష్పగుచ్ఛం అందజేశారు. ఈమెతో పాటు ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మంత్రి కొండా సురేఖ, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కూడా ఉన్నారు. కాంగ్రెస్‌లో చేరాలని ఫిక్స్ అయిన తర్వాతే ఈ భేటీ జరిగిందనే వార్తలు గుప్పుమంటున్నాయి.

తీవ్రవాద ఉచ్చులో ప్రపంచ మానవాళి విలవిల..!

తీవ్రవాదం విచక్షణారహిత విధ్వంస రచన మాత్రమే. ఉగ్రవాద కోరలు అమాయకులను కబలించడానికే. ప్రపంచ దేశాలన్నీ తీవ్రవాద వేడికి మాడుతున్నాయి. సైనిక బలగాలతో పాటు అమాయక సామాన్య ప్రజలు కూడా తీవ్రవాద వేటుకు బలి అవుతున్నాయి. 2017 తర్వాత అత్యధికంగా తీవ్రవాదుల విష విధ్వంసానికి 2023లో 22 శాతం అధికంగా 8,352 మంది ప్రాణాలు కోల్పోవడం జరిగింది. 9/11 తీవ్రవాద దాడి తర్వాత ఇటీవల 07 అక్టోబర్ 2023న హమాస్ దాడిలో అత్యధికంగా ఇజ్రాయిల్ సైన్యంతో పాటు సామాన్య జనం కూడా 1,200 మంది మరణించడం, 250 మంది వరకు బందీలుగా హమాస్‌కు పట్టుబడడం చాలా విచారకరం. 2023లో ప్రపంచ తీవ్రవాద ప్రభావంలో 94 శాతం వరకు సబ్-సహారా ఆఫ్రికా, మిడిల్ ఈస్ట్, నార్త్ ఆఫ్రికా, దక్షిణ ఆసియా ప్రాంత దేశాల్లో మాత్రమే నమోదు కావడం విచారకరం. "గ్లోబల్ టెర్రరిజమ్ ఇండెక్స్-2024" వివరాల ప్రకారం అత్యధిక తీవ్రవాద దాడులు, మరణాలు నమోదు చేసుకున్న దేశాల జాబితాలో భారత్ 14వ స్థానంలో నిలిచింది. భారత్‌లో 2020-21లో 49 మరణాలు, 2021-22లో 45, 2022-23లో 18 వరకు మరణాలు తగ్గడం గమనించారు.

తీవ్రవాద దాడులు తగ్గినా మరణాలు పెరిగాయా?!

2023 ఏడాదిలో తీవ్రవాద దాడుల సంఖ్య 22 శాతం (3,350) వరకు తగ్గినప్పటికీ మరణాలు మాత్రం అధికంగానే నమోదు అయ్యాయని ఇటీవల విడుదలైన "గ్లోబల్ టెర్రరిజం ఇండెక్స్ - 2024" నివేదిక చేసిన స్పష్టం చేస్తున్నది. హమాస్ దాడికి ప్రతిచర్యగా ఇజ్రాయిలీ మిలిటరీ చేస్తున్న దాడుల్లో 25,000 మంది వరకు పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోవడం గమనించాం. అత్యధికంగా పాకిస్థాన్‌లో 490 తీవ్రవాద దాడులు జరిగాయని, దాడులు తగ్గుముఖం పట్టినప్పటికీ జరుగుతున్న తీవ్రమైన ఆధునిక ఆయుధ దాడులు అత్యధిక ప్రాణ, ఆస్తి నష్టాలను మిగుల్చుతున్నాయి. 2015లో 57 దేశాలు, 2022లో 44 దేశాలు, 2023లో 41 దేశాలు తీవ్రవాద దాడులను చవిచూచాయి. సాధారణంగా అఫ్ఘానిస్థాన్, ఇరాక్ దేశాల్లో తీవ్రవాద నష్టాలు అధికంగా ఉంటూ వస్తున్నప్పటికీ నేడు తాజాగా విడుదలైన 11వ గ్లోబల్ టెర్రరిజమ్ ఇండెక్స్ వివరాల ప్రకారం 'బుర్కినా ఫాసో' అను దేశంలో అత్యధికంగా 258 దాడుల్లో దాదాపు నాలుగవ వంతు ప్రపంచ మరణాలు, అనగా 2,000లకు పైగా ప్రజలు ప్రాణాలు అర్పించారు. 2023లో 'బుర్కినా ఫాసో' దేశంలో దాడులు 17 శాతం తగ్గినప్పటికీ 68 శాతం వరకు మరణాలు పెరిగాయని తెలుస్తున్నది. గతంలో ఇరాక్ దేశం తీవ్రవాద జాబితాలో తొలి 10 స్థానాల లోపు ఉండేదని, 2023లో ఆ 10 స్థానాల నుంచి బయట పడి 99 శాతం మరణాలు, 90 శాతం దాడులు తగ్గినట్లు గమనించారు. అఫ్ఘానిస్థాన్‌లో కూడా 2007 తర్వాత 84 శాతం మరణాలు, 75 శాతం దాడులు తగ్గడం హర్షదాయకమే.

ప్రపంచ అత్యంత ఘోరమైన తీవ్రవాద సంస్థలు:

ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రమాదకర తీవ్రవాద సంస్థలుగా ఇస్లామిక్ స్టేట్ (ఐఎస్), దాని అనుబంధ సంస్థలు జమాత్ నుస్రత్ అల్-ఇస్లామ్ వాల్ ముస్లిమీన్ (జెఎన్ఐఎం), హమాస్, అల్-షబాబ్ అనబడే గ్రూపులు ఉన్నాయి. గత తొమ్మిదేళ్లుగా అత్యంత ఘోరమైన తీవ్రవాద సంస్థగా ఐఎస్ రికార్డుల్లోకి ఎక్కుతూ అత్యధిక దాడులు, మరణాలకు కారణం అవుతున్నది. గతంలో 30 దేశాల్లో అల్లకల్లోలం సృష్టించిన ఐఎస్ సంస్థ 2023లో మాత్రం 20 దేశాల్లో మాత్రమే తమ ఉనికిని చాటుకుంది. 2009లో 141 తీవ్రవాద గ్రూపులు వివిధ దేశాల్లో దాడులు చేయగా, 2023లో మాత్రం 66 గ్రూపులు మాత్రమే దాడులు నమోదు చేసుకున్నాయి. నేడు జరుగుతున్న ప్రతి తీవ్రవాద దాడిలో అధిక ప్రాణాపాయ రేటు నమోదు అవుతున్నట్లు స్పష్టం చేశారు. 2023లో సంక్షోభాలు ఎదుర్కొన్న దేశాల్లో ప్రాణాపాయ రేటు 2.7 ఉండగా, ఇతర దేశాల్లో 0.48 మాత్రమే రికార్డు అయ్యింది.

10 అత్యధిక తీవ్రవాద దేశాలు:

2023లో ఐదు పశ్చిమ దేశాల్లో గత ఏడాది కన్న 55 శాతం తగ్గి 23 తీవ్రవాద దాడులు (యూఎస్‌లో 16 దాడులు) జరిగాయని, 2017లో 176 దాడులు జరిగాయని గమనించాలి. పశ్చిమ దేశాల్లో తీవ్రవాద దాడులు గణనీయంగా తగ్గినప్పటికీ 07 అక్టోబర్ హమాస్ దాడులతో యూరోప్ దేశాల్లో రాజకీయ ఉద్రిక్తతలు పెరగడం కొంత కలవరానికి కారణం అవుతున్నది. అత్యధిక తీవ్రవాద ప్రభావం ఎదుర్కొన్న 10 దేశాల్లో వరుసగా బుర్కినా ఫాసో(1వ స్థానం), ఇజ్రాయిల్(2), మాలి(3), పాకిస్థాన్(4), సిరియా(5), అఫ్ఘానిస్థాన్(6), సొనాలియా(7), నైజీరియా(8), మయన్మార్(9), నైగర్(10వ స్థానం)లు ఉన్నాయి. 11వ స్థానంలో ఇరాక్, 14వ స్థానంలో ఇండియా, 26వ స్థానంలో ఇరాన్, 30వ స్థానంలో యూఎస్, 32వ స్థానంలో బంగ్లాదేశ్, 33వ స్థానంలో శ్రీలంక, 35వ స్థానంలో రష్యా, 37వ స్థానంలో జర్మనీ, 41వ స్థానంలో యూకె64వ స్థానంలో జపాన్, 73వ స్థానంలో చైనా, 88వ స్థానంలో ఐర్లాండ్ ఉండగా ఇతర 75కు పైగా దేశాల్లో ఒక్క తీవ్రవాద కేసు కూడా నమోదు కాలేదు.

తీవ్రవాదం రక్తపాతానికి, ఉగ్రవాదం ఘోరమైనహేయమైన చర్య అని తెలుసుకుంటూ రక్తపాతాన్ని మరిచి ప్రపంచ శాంతికి ఉగ్ర సంస్థలు ఊతం ఇవ్వాలి. ఇస్లామిక్ తీవ్రవాదం ప్రపంచ మానవాళి అంతానికి సంకేతమని తెలుసుకొని మసలు కోవాలి. డిజిటల్ యుగంలో మతాల మంటలు, కులాల కుతంత్రాల ద్వారా రక్తపుటేర్లు మాత్రమే మిగులుతాయని బుద్ధి తెచ్చుకోవాలి. దారికి రాని, చెబితే వినని ఇక్లామిక్ తీవ్రవాద సంస్థలపై సైనిక దాడులు చేసి కలుపు మొక్కల్ని నిర్దయగా పెకిలించాల్సిందే. ఈ క్రమంలో శాంతి పావురాలు భూగోళం చుట్టు స్వేచ్ఛగా ఎగరాలని కోరుకుందాం, తీవ్రవాదాన్ని సదా వ్యతిరేకిద్దాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ మిల్లెట్స్ 2023 ముగింపు వేడుక ఇటలీలోని రోమ్‌లోని FAO ప్రధాన కార్యాలయంలో హైబ్రిడ్ సెటప్

న్యూఢిల్లీ, మార్చి 30:ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ (ఈయా) 29 మార్చి 2024న ఇటలీలోని రోమ్‌లోని ఈయా ప్రధాన కార్యాలయంలో ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ మిల్లెట్స్ (ఎజఓ) 2023 ముగింపు వేడుకను నిర్వహించింది. అధిక-స్థాయి హైబ్రిడ్ ఈవెంట్ పాల్గొనేవారిని వ్యక్తిగతంగా మరియు వాస్తవంగా చేరడానికి అనుమతించింది మరియు వ్యవసాయ శాఖ మరియు రైతు సంక్షేమ శాఖ అదనపు కార్యదర్శి శ్రీమతి సహా ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుండి గౌరవనీయులైన ప్రముఖులచే అలంకరించబడింది. ప్రభుత్వం నుండి మణిందర్ కౌర్ ద్వివేది భారతదేశం యొక్క

సైన్‌డిస్క్రిప్షన్ ముందు నిలబడి ఉన్న వ్యక్తుల సమూహం స్వయంచాలకంగా రూపొందించబడింది

అదనపు కార్యదర్శి, శ్రీమతి. మణిందర్ కౌర్ ద్వివేది, ప్రభుత్వం నుండి భారతదేశం, వివిధ స్టార్టప్‌లు, పరిశ్రమలు, ఎఫ్‌పిఓలతో కూడిన భారతదేశం యొక్క అభివృద్ధి చెందుతున్న మిల్లెట్ పర్యావరణ వ్యవస్థ యొక్క ప్రాముఖ్యతను, మిల్లెట్‌లను ప్రోత్సహించడంలో మరియు స్వీకరించడంలో నొక్కిచెప్పింది.

డైరెక్టర్-జనరల్, ఈయా, ఆతీ. ఖిజ ఆనీనిణంబీ అధికారిక ముగింపు వేడుకలో తన ప్రారంభ వ్యాఖ్యలలో, మిల్లెట్-సంబంధిత కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడానికి అంతర్జాతీయ సమాజం నిబద్ధతతో మెచ్చుకున్నారు మరియు అందరికీ ఆహార భద్రత మరియు పోషకాహారాన్ని సాధించడంలో మిల్లెట్ల కీలక పాత్రను నొక్కిచెప్పారు.

FAOకు ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ నైజీరియా యొక్క మంత్రి మరియు శాశ్వత ప్రతినిధి మిస్టర్ యాయా అడిసా ఒలైటన్ ఒలనిరన్ మిల్లెట్ యొక్క ప్రాముఖ్యతను మరియు నైజీరియాలో స్థిరమైన వ్యవసాయ పద్ధతులలో మిల్లెట్ సాగును ఏకీకృతం చేయడానికి వ్యూహాలను వివరించారు. ఇంకా వేడుకలో, హాజరైనవారు వివిధ ప్రాంతాలలో అంతర్జాతీయ మిల్లెట్స్ సంవత్సరం 2023 కింద నిర్వహించబడిన విభిన్న రకాల కార్యకలాపాలు మరియు ఈవెంట్‌లను ప్రదర్శించే ఆకర్షణీయమైన వీడియోను ప్రదర్శించారు, ఇది ప్రపంచవ్యాప్త విస్తరణ మరియు చొరవ యొక్క ప్రభావాన్ని ప్రోత్సహిస్తుంది.

కాన్ఫరెన్స్ రూమ్‌లోని వ్యక్తుల సమూహం వివరణ స్వయం చాలకంగా రూపొందించబడింది

అంతర్జాతీయ మిల్లెట్స్ సంవత్సరం 2023 విజయవంతానికి పాల్గొనే వారందరికీ అచంచలమైన నిబద్ధత మరియు అంకితభావానికి కృతజ్ఞతలు తెలుపుతూ డిప్యూటీ డైరెక్టర్-జనరల్ FAO శ్రీమతి బెత్ బెచ్‌డోల్ యొక్క ముగింపు వ్యాఖ్యలతో వేడుక ముగిసింది. నియమించబడిన సంవత్సరానికి మించి మిల్లెట్లు.

భారతదేశం చేసిన ప్రతిపాదనను అనుసరించి, 70 కంటే ఎక్కువ దేశాల మద్దతుతో, ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ, మార్చి 2021లో దాని 75వ సెషన్‌లో, 2023ని అంతర్జాతీయ మిల్లెట్స్ సంవత్సరంగా ప్రకటించింది. మిల్లెట్ వినియోగం వల్ల కలిగే పోషక మరియు ఆరోగ్య ప్రయోజనాలు, ప్రతికూల మరియు మారుతున్న వాతావరణ పరిస్థితులలో మినుములు సాగుకు అనుకూలం మరియు ఉత్పత్తిదారులు మరియు వినియోగదారులకు స్థిరమైన మార్కెట్ అవకాశాలను సృష్టించడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి ఏడాది పొడవునా వేడుక విజయవంతంగా అవగాహన కల్పించింది. ముగింపు వేడుక IYM 2023 యొక్క విజయాలను మరియు దాని నుండి నేర్చుకున్న పాఠాలను తెలుసుకోవడానికి మరియు భవిష్యత్తులో పెట్టుబడులకు ప్రాధాన్యతలను గుర్తించడానికి, ముఖ్యంగా గుర్తించబడిన అడ్డంకులను పరిష్కరించడానికి మరియు మిల్లెట్స్ విలువ గొలుసులను బలోపేతం చేయడానికి ఒక వేదికగా పనిచేసింది.

ఈ కార్యక్రమం సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో మిల్లెట్ యొక్క ప్రాముఖ్యతను మరియు 'గ్లోబల్ సూపర్‌ఫుడ్'గా ఆవిర్భవించడాన్ని నొక్కిచెప్పే అంతర్దృష్టిగల చర్చలు మరియు ప్రదర్శనల శ్రేణిని ప్రదర్శించింది. డైరెక్టర్, ICAR-IIMR డాక్టర్. సి తారా సత్యవతి, #IYMClosingCeremonyలో భాగంగా ఏర్పాటు చేసిన ఒక ముఖ్యమైన సైడ్ ఈవెంట్, 'మిల్లెట్స్ సెక్టార్ కోసం పరిశోధన మరియు అభివృద్ధి'పై రౌండ్ టేబుల్ చర్చలో పటిష్టమైన మిల్లెట్ విలువ గొలుసును అభివృద్ధి చేయడానికి భారతదేశం యొక్క R&D ప్రయత్నాలపై అంతర్దృష్టులను పంచుకున్నారు.

మొబైల్ నంబర్‌లను డిస్‌కనెక్ట్ చేయమని ప్రజలను బెదిరించే, నటించే కాల్‌లకు వ్యతిరేకంగా ప్రభుత్వం సలహా

న్యూఢిల్లీ, మార్చి 30:డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ (ఆనీ), కమ్యూనికేషన్స్ మంత్రిత్వ శాఖ, పౌరులకు కాల్‌లు అందుకుంటున్నాయని, ఆనీ పేరుతో కాలర్లు తమ మొబైల్ నంబర్‌లు అన్నీ డిస్‌కనెక్ట్ చేయబడతాయని లేదా వారి మొబైల్ నంబర్‌లను బెదిరిస్తున్నారని పౌరులకు ఒక సలహా జారీ చేసింది. కొన్ని చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో దుర్వినియోగం చేస్తున్నారు. విదేశీ మూలాల మొబైల్ నంబర్‌ల నుండి వాట్సాప్ కాల్‌లు ప్రభుత్వ అధికారులలా నటించి ప్రజలను మోసం చేయడం గురించి కూడా ఆనీ సలహా ఇచ్చింది.

సైబర్ నేరగాళ్లు ఇటువంటి కాల్‌ల ద్వారా సైబర్ నేరాలు/ఆర్థిక మోసాలు చేసేందుకు వ్యక్తిగత సమాచారాన్ని బెదిరించేందుకు/దొంగిలించడానికి ప్రయత్నిస్తారు. ఆనీ తన తరపున అలాంటి కాల్ చేయడానికి ఎవరికీ అధికారం ఇవ్వదు మరియు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది మరియు అలాంటి కాల్‌లను స్వీకరించడంపై ఎటువంటి సమాచారాన్ని పంచుకోవద్దని కోరింది.

సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై దృష్టి సారించి, ఎనర్జీ డొమైన్‌లో సంయుక్త R&D నిర్వహించడానికి నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ మరియు R&D ఇండియా

న్యూఢిల్లీ, మార్చి 30:నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ (=ఉణ) మరియు ఖుఅ ఇండియా లిమిటెడ్. స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను ప్రోత్సహించడంపై దృష్టి సారించి, ఎనర్జీ డొమైన్‌లో పరిశోధన ఉ అభివృద్ధి కోసం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (జశీజు)ని స్థాపించడానికి అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. జశీజు యొక్క పరిశోధన మరియు అభివృద్ధి ప్రయత్నాల ఫలితాలు శిక్షణ మరియు సామర్థ్య నిర్మాణం ద్వారా విద్యుత్ రంగానికి వ్యాప్తి చెందుతాయి. ఎంఓయు కింద, ఎన్‌పిటిఐ మరియు పిటిసి ఇండియా లిమిటెడ్ జశీజు ద్వారా పరిశోధన, అభివృద్ధి మరియు జ్ఞాన భాగస్వామ్యాన్ని చేపట్టేందుకు సహకరిస్తాయి.

2024 మార్చి 28న న్యూఢిల్లీలోని విద్యుత్ మంత్రిత్వ శాఖ కార్యాలయంలో ఎంఓయూపై డైరెక్టర్ జనరల్, చీూ×,, డాక్టర్ త్రిప్తా ఠాకూర్ మరియు సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (ఎ=),్రాజ ఇండియా లిమిటెడ్, శ్రీమతి కోయెల్ సింఘాల్ సంతకం చేశారు. యొక్క జవీణ,్రాజ ఇండియా లిమిటెడ్, డా. రాజీబ్ ఐ మిశ్రా; భారత ప్రభుత్వ విద్యుత్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ పంకజ్ అగర్వాల్ సమక్షంలో.

అప్పుడు జార్ఖండ్‌లో జరిగిందే ఇప్పుడు ఢిల్లీలో జరుగుతోంది: కల్పనా సోరెన్

న్యూఢిల్లీ, మార్చి 30:నరేంద్ర మోదీ సర్కారు కేంద్ర దర్యాప్తు సంస్థలను వినియోగిస్తున్న తీరుపై జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ భార్య కల్పనా సోరెన్ మండిపడ్డారు. అప్పుడు హేమంత్ సోరెన్‌ను అరెస్ట్ చేసి జైల్లో పెట్టిన విషయాన్ని, ఇప్పుడు అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించిన విషయాన్ని ప్రస్తావిస్తూ.. 'రెండు నెలల క్రితం జార్ఖండ్‌లో ఏదైతే జరిగిందో.. ప్రస్తుతం ఢిల్లీలో అదే జరుగుతోందని విమర్శించారు.అప్పుడు తన భర్తను జైలుకు పంపినట్టే ఇప్పుడు కేజ్రీవాల్‌ను జైలుకు పంపారని కల్పనా సోరెన్ అన్నారు. ఇవాళ మధ్యాహ్నం ఢిల్లీలో కేజ్రీవాల్ భార్య సునీతా కేజ్రీవాల్‌ను కలిసి బయటికి వచ్చిన అనంతరం కల్పనా సోరెన్ మీడియాతో మాట్లాడారు. కేంద్రం తీరుకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని తాము నిర్ణయించుకున్నామని చెప్పారు.ఇప్పుడు తాను కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్మన్ సోనియాగాంధీని కలువబోతున్నానని, జార్ఖండ్‌లో ప్రస్తుత పరిస్థితిపై ఆమెతో చర్చిస్తానని కల్పనా సోరెన్ తెలిపారు.

చట్టబద్ధమైన పాలనపై భారతదేశానికి ఏ దేశం నుండి పాఠాలు అవసరం లేదు - ఉపరాష్ట్రపతి

న్యూఢిల్లీ, మార్చి 30:భారతదేశం పటిష్టమైన న్యాయ వ్యవస్థతో కూడిన ప్రజాస్వామ్య దేశమని, ఇది ఏ వ్యక్తి లేదా ఏ సమూహంతోనూ రాజీపడదని ఉపరాష్ట్రపతి శ్రీ జగదీప్ ధన్‌ఖర్ ఈరోజు నొక్కి చెప్పారు. భారత ప్రజాస్వామ్యం అద్వితీయమైనదిగా అభివర్ణించిన విపి, భారతదేశానికి చట్టబద్ధమైన పాలనపై ఎవరి నుండి పాఠాలు అవసరం లేదని పేర్కొన్నారు.

ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ (ఐఐపిఎ) 70వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను ఉద్దేశించి శ్రీ ధన్‌ఖర్ మాట్లాడుతూ, ఈ రోజు భారతదేశంలో "చట్టం ముందు సమానత్వం అనేది ఒక కొత్త ప్రమాణం" అని మరియు తమను తాము అతీతంగా భావించే వారిని చట్టం బాధ్యులను చేస్తుందని అన్నారు. చట్టం. "అయితే మనం ఏమి చూస్తాము? చట్టం తన మార్గాన్ని తీసుకున్న క్షణంలో, వారు వీధుల్లోకి వస్తారు, అధిక డెసిబెల్ చర్చలు, మానవ హక్కుల ద్వారా చెత్త స్వభావం యొక్క నేరాన్ని మభ్యపెడతారు. ఇది మా ముక్కు కింద జరుగుతోంది, "అన్నారాయన.

భారత న్యాయవ్యవస్థ వటిష్ఠమైనది, ప్రజలకు అనుకూలమైనది మరియు స్వతంత్రమైనదిగా అభివర్ణిస్తూ, "చట్టం అమలులోకి వచ్చినప్పుడు ఒక వ్యక్తి లేదా సంస్థ లేదా సంస్థ వీధుల్లోకి రావడానికి సమర్థన ఏమిటి?" అని ప్రశ్నించారు.

ఈ సమస్యపై లోతైన చర్చలకు పిలుపునిస్తూ, శ్రీ ధంఖర్ ఇలా అడిగారు, "ప్రజలు ఫిర్యాదు చేసే పద్ధతిలో, చట్టబద్ధమైన పాలన నుండి తప్పించుకునే వినాశకరమైన ధోరణిలో ఆర్మెస్ట్రేట్ చేయగలరా? చట్టాన్ని ఉల్లంఘించడంలో నిమగ్నమైన వ్యక్తి బాధితుల కార్టును ఎలా ఫ్లే చేయగలడు?

అవినీతికి ఇకపై ప్రతిఫలం లేదని విపి సూచించారు, "అవినీతి అనేది అవకాశం, ఉపాధి లేదా ఒప్పందానికి మార్గం కాదు. ఇది జైలుకు వెళ్లే మార్గం. సిన్డ్రమ్ దానిని భద్రపరుస్తుంది. " ఇది పండుగల సీజన్ లేదా వ్యవసాయ సీజన్ అయినందున అవినీతిపరులను డీల్ చేయకూడదనే హేతువును కూడా అతను ప్రశ్నించాడు మరియు "దోషితులను రక్షించడానికి ఏదైనా సీజన్ ఎలా ఉంటుంది.. చట్ట పాలనకు మార్గం తీసుకోండి, అదే ఏకైక మార్గం! భారత న్యాయవ్యవస్థ యొక్క ప్రజల అనుకూల వైఖరిని ప్రశంసిస్తూ, శ్రీ ధన్‌ఖర్ "అర్ధరాత్రి సమావేశమైన న్యాయవ్యవస్థ, సెలవు రోజున సమావేశమై, ఉపశమనం కలిగించింది" అని అన్నారు. మా సంస్థలను లక్ష్యంగా చేసుకునే ధోరణిని ప్రశ్నిస్తూ, వైస్ ప్రెసిడెంట్ "రిజిస్టర్ లేదా గుర్తింపు లేని వ్యక్తుల సమూహం రాజకీయ పార్టీగా వ్యవహరిస్తే, మనం ఏమి చేస్తాము? వారు జవాబుదారీ కాదు, వారు ట్రాక్షన్ పొందుతారు. మనం దాని కంటే పైకి ఎదగాలి."

భారతదేశ ఎదుగుదల కొన్ని త్రైమాసికాల్లో జీర్ణించుకోలేనిదని పేర్కొన్న విపి, "తన నాగరికత, ఆర్థిక వ్యవస్థ, జనాభా పరిమాణం, ప్రజాస్వామ్య పని చేసే భారతదేశం నిర్ణయాలు తీసుకునే ప్రపంచ గదిలో ఉండాలి'' అని నొక్కి చెప్పారు. యుఎన్ఎస్‌సి సీటు కోసం భారతదేశం వాదనను మరింత సమర్థిస్తూ, రాజ్యాంగబద్ధంగా నిర్మాణాత్మక ప్రజాస్వామ్యాన్ని కలిగి ఉన్న ప్రపంచంలోని ఏకైక దేశంగా విశిష్ట స్థానం ఉన్న భారతదేశం వంటి దేశానికి మీకు ప్రాతినిధ్యం ఉంటే తప్ప, సంస్థ ఐక్యరాజ్యసమితి రక్షణగా మరియు ప్రభావవంతంగా ఉండదని అన్నారు. స్థాయిలు.

ఈ సందర్భంగా, వైస్ ప్రెసిడెంట్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ (ఐఐపిఎ) పునర్నిర్మించిన ప్రాంగణాన్ని కూడా ప్రారంభించారు మరియు ఐఐపిఎ యొక్క అనేక ప్రచురణలను విడుదల చేశారు.

శ్రీ సురేంద్ర నాథ్ త్రిపాఠి, DG, IIPA శ్రీ అమితాబ్ రంజన్, రిజిస్ట్రార్, IIPA మరియు ఇతర ప్రముఖులు హాజరయ్యారు.

పెన్సిల్‌తో ఎమ్మెల్యే చిత్రపటం.. బహుకరించిన ప్రవళిక..

మహబూబ్‌నగర్, మార్చి 30:నారాయణ పేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని అమరచింత మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన నామాల రవి కుమార్తె నామాల ప్రవళిక ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిపై అభిమానంతో విద్యార్థిని ప్రవళిక పెన్సిల్ తో ఎమ్మెల్యే చిత్రపటాన్ని అత్యద్భుతంగా చిత్రీకరించింది.తాను గీసిన ఈ చిత్రపటాన్ని ఇవాళ ఓ శుభకార్యంలో పాల్గొనేందుకు అమరచింత పట్టణానికి వెళ్ళిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి విద్యార్థిని ప్రవళిక తను పెన్సిల్ తో చిత్రించిన ఎమ్మెల్యే చిత్రపటాన్ని బహూకరించింది. ఈ సందర్భంగా విద్యార్థిని ప్రవళిక ప్రతిభను మెచ్చుకుంటూ ఎమ్మెల్యే అభినందించారు

గెలుపు లక్ష్యంగా పని చేయండి- కార్యకర్తలకు జగన్ పిలుపు

అమరావతి, మార్చి 30:ఈ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని.. తమ ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని తనను కలిసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు, పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు వైసీపీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్. కర్నూలు జిల్లా పత్తికొండ స్టే పాయింట్ వద్ద పత్తికొండ, ఆలూరు, మంత్రాలయం, కళ్యాణదుర్గం, కర్నూలు జిల్లా వైసీపీ నేతలు కలిశారు.

వారితో సుమారు గంటన్నరకు పైగా గడిపారు. .. పలువురు పార్టీ నేతలను, సీనియర్ కార్యకర్తలను పలకరిస్తూ.. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న ఆయన.. వచ్చే ఎన్నికల్లో ఎలా పనిచేయాలన్నదానిపై పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు.

మరోవైపు.. స్టే పాయింట్ వద్ద ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమక్షంలో వైయస్సార్ కాంగ్రెసు పార్టీలో పలువురు నేతలు చేరారు.. కళ్యాణదుర్గం నియోజకవర్గానికి చెందిన పలువురు తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.. కళ్యాణదుర్గం నియోజకవర్గం టీడీపీ ఇంఛార్జ్‌గా ఉన్న ఉమామహేశ్వర నాయుడు ఆధ్వర్యంలో.. వైసీపీలో చేరారు పలువురు నేతలు.. వైసీపీ కండువా కప్పుకున్నారు.

జయమిత్ర సాహిత్య సాంస్కృతిక వేదిక ఆహ్వానం

జయమిత్ర సాహిత్య సాంస్కృతిక వేదిక అధ్యక్షులు
ఆచార్య జి.చెన్నకేశవరెడ్డి 80వ జన్మదిన సందర్భంగా
కేంద్ర సాహిత్య అకాడమి పురస్కార గ్రహీత
అంపశయ్య నవీన్‌గారికి పురస్కారం సగౌరవ సమర్పణ

కేంద్ర సాహిత్య అకాడమి పురస్కారం ప్రకటించిన సందర్భంగా ప్రసిద్ధ అనువాదకులు, కవి శ్రీ ఎలనాగగారికి జయమిత్ర సాహిత్య సాంస్కృతిక వేదిక అధ్యక్షుడి అభినందన సత్కారం

వేదిక : సమావేశ మందిరం, రవీంద్ర భారతి మొదటి అంతస్తు
తేది: 7 ఏప్రిల్ 2024: ఆదివారం, సమయం: మధ్యాహ్నం 2.00 గంటలకు

అధ్యక్షులు: డా॥ అమ్మంగి వేణుగోపాల్
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కాళోజీ తొలి పురస్కార గ్రహీత
ముఖ్యఅతిథి: శ్రీమతి వాణీదేవి సురభి, ఎమ్.ఎల్.సి.
గౌరవ అతిథులు: శ్రీ డి.కె.సమరసింహారెడ్డి, మాజీ మంత్రివర్యులు
శ్రీ పి.వి. ప్రభాకరరావు, చైర్మన్, పీవీ గ్లోబల్ ఫౌండేషన్
విశిష్ట అతిథులు ఆచార్య వెలుదండ నిత్యానందరావు
ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖ పూర్వాధ్యక్షులు
డా॥ వై. రామకృష్ణారావు, సుప్రసిద్ధ విమర్శకులు, కవి
ఆచార్య పి.లక్ష్మీనారాయణ, సుప్రసిద్ధ కవి
ఆత్మీయ అతిథులు డా॥ ఎం.కె.రాము, రసమయి అధ్యక్షులు
శ్రీ ఎస్.టి.సురేందర్‌రావు, రిటైర్డ్ జాయింట్ డైరెక్టర్, కళాశాల విద్య
ఆచార్య ఎం.శంకర్‌రెడ్డి, మాజీ గ్రంథాలయాధికారి, పొ.శ్రీ.తెలుగు వి.వి.
డా॥నాళేశ్వరం శంకరం, కేంద్ర సాహిత్య అకాడమి సలహాసంఘ సభ్యులు
శ్రీ కోట్ల వేంకటేశ్వరరెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కాళోజీ పురస్కార గ్రహీత
డా॥ గంటా జలంధరరెడ్డి, తెలంగాణ భాషా సాంస్కృతిక మండలి అధ్యక్షులు
శ్రీ చీకోలు సుందరయ్య, సువిఖ్యాత జర్నలిస్టు, రచయిత
శ్రీమతి అమ్మంగి కవితాస్వామి, 'ముందడుగు' కవయిత్రి

అందరికీ మా సాదర ఆహ్వానం

సమావేశ సంధాన కర్త: డా॥ సూర్యప్రకాశరావు రాయారావు, మొబైల్: 9441046839

పిఠాపురంలో జనసేనాని..పవన్‌కు ఘన స్వాగతం..

-వేద పండితుల ఆశీర్వచనం..
-టిడిపి నేత వర్మ ఇంటికి వెళ్లిన పవన్
-గంటపాటు చర్చలు.. అక్కడే లంచ్
-పాద గయ పుణ్యక్షేత్రంలో వారాహి కి పూజలు
-వల్లభ దత్తాత్రేయుడిని దర్శించకున్న జనసేనాని

అమరావతి, మార్చి 30:జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నాలుగు రో?జుల పర్యటనకు పిఠాపురం చేరుకున్నారు.. బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్ లో గొల్లప్రోలు దగ్గర ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ లో దిగారు. హెలిప్యాడ్ వద్ద జనసేన, టిడిపి పార్టీల నాయకులు, కార్యకర్తలు ఆయనకు సాదర స్వాగతం పలికారు. శ్రీపాద గయ శ్రీపాద వల్లభ ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి సకల విజయం సిద్ధిరస్తు అంటూ వేద ఆశీర్వచనాలు అందించారు.

అక్కడి నుంచి దొంతమూరులోని టీడీపీ పిఠాపురం ఇంఛార్జి, మాజీ ఎమ్మెల్యే వర్మ నివాసానికి బయలుదేరివెళ్లారు.. ఆయనతో గంటపాటు చర్చలు జరిపారు పవన్. అనంతరం అక్కడే లంచ్ చేశారు.అక్కడి నుంచి బయలు దేరి పాద గయ పుణ్యక్షేత్రానికి వెళ్లారు..అక్కడ తన ప్రచార రథం వారాహి వాహనానికి ప్రత్యేక పూజలు చేయించారు.. పూజల అనంతరం శ్రీపాద, శ్రీ వల్లభ దత్తాత్రేయుడిని పవన్ దర్శించుకున్నారు.

కాగా, హెలిప్యాడ్ వద్ద పవన్ కి స్వాగతం పలికినవారిలో జనసేన పార్టీ పి.ఎ.సి. సభ్యులు, కాకినాడ రూరల్ అభ్యర్థి పంతం నానాజీ, కాకినాడ పార్లమెంట్ అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, పార్టీ నేతలు కొత్తపల్లి సుబ్బారాయుడు, తోట సుధీర్, మర్రెడ్డి శ్రీనివాస్, శ్రీ తుమ్మల రామస్వామి, దాసరి కిరణ్, టీడీపీ నేతలు గిరీష్ వర్మ, నగేష్ తదితరులు ఉన్నారు.

రేపు ఉప్పాడ సెంటర్‌లో బహిరంగ సభ నిర్వహిస్తారు. ఏప్రిల్ 1న పార్టీ చేరికలు పర్యవేక్షించి, నియోజకవర్గంలోని మేధావులతో సమావేశం కానున్నారు. ఏప్రిల్ రెండో తేదిన పిఠాపురంలో జరిగే వివిధ కార్యక్రమాలలో పాల్గొంటారు.. ఏప్రిల్ 3న తెనాలి, 4న నెల్లిమర్ల, 5న అనకాపల్లి, 6న ఎలమంచిలి, 7న పెందుర్తి, 8న కాకినాడ గ్రామీణం, 9న పిఠాపురం, 10న రాజోలు, 11న పి. గన్నవరం, 12న రాజానగరం నియోజకవర్గాల్లో పవన్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తారు.

గోధుమల స్టాక్ పొజిషన్‌ను తప్పనిసరిగా ప్రకటించాలని ప్రభుత్వం ఆదేశం

న్యూఢిల్లీ, మార్చి 30:మొత్తం ఆహార భద్రతను నిర్వహించడానికి మరియు హోర్డింగ్ మరియు నిమ్నపటమైన ఊహాగానాలను నిరోధించడానికి, భారత ప్రభుత్వం అన్ని రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలలో వ్యాపారులు/టోకు వ్యాపారులు, చిల్లర వ్యాపారులు, పెద్ద చైన్ రిటైలర్లు మరియు ప్రాసెసర్లు తమ గోధుమల స్టాక్ పొజిషన్‌ను ప్రకటించాలని నిర్ణయించింది. పోర్టల్‌లో స్టాక్ క్రమం తప్పకుండా మరియు సరిగ్గా బహిర్గతం చేయబడిందని నిర్ధారించడానికి సంబంధిత అన్ని చట్టపరమైన సంస్థలు.

ఇంకా, రాష్ట్రాలు మరియు జులలోని అన్ని వర్గాల సంస్థలకు గోధుమ స్టాక్ పరిమితి 31.03.2024న ముగుస్తుంది. ఆ తర్వాత, ఎంటిటీలు పోర్టల్‌లో గోధుమ స్టాక్‌ను బహిర్గతం చేయాలి. అన్ని వర్గాల ఎంటిటీల ద్వారా బియ్యం స్టాక్ డిక్లరేషన్ ఇప్పటికే ఉంది. పోర్టల్‌లో నమోదు చేసుకోని ఏదైనా సంస్థ తమను తాము నమోదు చేసుకుని, ప్రతి శుక్రవారం గోధుమలు మరియు బియ్యం స్టాక్‌ను బహిర్గతం చేయడం ప్రారంభించవచ్చు. ఇప్పుడు, అన్ని చట్టపరమైన సంస్థలు తమ గోధుమలు మరియు బియ్యం స్టాక్‌ను క్రమం తప్పకుండా పోర్టల్‌లో ప్రకటించాలి.

దేశంలో ధరలను నియంత్రించడానికి మరియు సులభంగా లభ్యమయ్యేలా చేయడానికి ఆహార మరియు ప్రజా పంపిణీ శాఖ గోధుమలు మరియు బియ్యం స్టాక్ పొజిషన్‌పై నిశితంగా గమనిస్తోంది.

ప్రధానమంత్రి ఒడిపై మొదటి "మర్చంట్ నేవీ జెండాను పిన్ చేయడంతో వారం రోజుల పాటు జాతీయ సముద్రయాన వేడుకలు

న్యూఢిల్లీ, మార్చి 30:ఏప్రిల్ 5 నుండి ప్రారంభమయ్యే జాతీయ సముద్రయాన దినోత్సవం వారం రోజుల పాటు జరుపుకోవడానికి సిద్ధమవుతున్న ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీని ఓడరేవులు, షిప్పింగ్ మరియు మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ ఎఐ రామచంద్రన్ తన ఒడిలో పిన్ చేసిన 'మర్చంట్ నేవీ ఫ్లాగ్'తో సత్కరించారు. జలమార్గాలు, 29 మార్చి 2024న న్యూఢిల్లీలో డైరెక్టర్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ శ్రీ శ్యామ్ జగన్నాథన్ మరియు ఇతర సీనియర్ అధికారుల సమక్షంలో. అదనంగా, ప్రధానమంత్రికి జ్ఞాపికను అందించారు.

ఈ వేడుక యొక్క ప్రాముఖ్యత నావికుల సేవలను గౌరవించడం మరియు భారతదేశ సముద్ర చరిత్రలో గర్వించదగిన క్షణాన్ని స్మరించుకోవడం. నేషనల్ మారిటైమ్ వీక్, మార్చి 29, 2023 నుండి ఏప్రిల్ 5, 2023 వరకు విస్తరించి ఉంది, ఇది నావికుల అమూల్యమైన సహకారానికి నివాళి అర్పిస్తుంది. ఇది ఓ/బ యొక్క మొదటి భారతీయ స్టీమ్‌షిప్ "హ.హా. లాయల్టీ" యొక్క చారిత్రాత్మక ప్రయాణాన్ని కూడా సూచిస్తుంది. సింధియా స్టీమ్ నావిగేషన్ కో. లిమిటెడ్, ముంబై, 1919లో ఈ రోజున ముంబై నుండి లండన్ (జఐ)కి తన తొలి సముద్రయానంలో అంతర్జాతీయ జలాల్లోకి ప్రవేశించింది, ఇది ఇప్పుడు "జాతీయ సముద్రతీర దినోత్సవం"గా గుర్తించబడింది.

శ్రీ టి.కె. రామచంద్రన్ తన ప్రసంగంలో, ప్రపంచ సరఫరా గొలుసును నిలబెట్టుకోవడంలో భారతీయ నావికులు పోషించే కీలక పాత్రను నొక్కి చెప్పారు. జాతీయ సముద్ర వారోత్సవాలు ఈ సముద్రపు అలనాటి వీరులకు నివాళి అని పునరుద్ఘాటించారు. మర్చంట్ నేవీ జెండాను సగర్వంగా ధరించిన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ సంజ్ఞ, ఈ వారం రోజుల వేడుకల ప్రారంభాన్ని సూచిస్తుంది.

ముంబై, చెన్నై, కోల్‌కతా, కాండ్లా, విశాఖపట్నం వంటి ప్రధాన ఓడరేవులతో పాటు వివిధ రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలలోని మధ్యవర్తి, చిన్న మరియు అంతర్గత నీటి ఓడరేవులను విస్తరించి దేశవ్యాప్తంగా జాతీయ సముద్ర దినోత్సవ వేడుకలు నిర్వహించబడతాయి. ఈ వేడుకలు స్వాతంత్ర్యం తర్వాత భారతీయ సముద్ర పరిశ్రమ సాధించిన అద్భుతమైన పురోగతిని హైలైట్ చేయడానికి ఉపయోగపడతాయి, మన జాతీయ GDP దాని గణనీయమైన సహకారాన్ని నొక్కి చెబుతాయి.

షిప్పింగ్‌ను అభివృద్ధి చేయడంలో మరియు దేశం యొక్క శ్రేయస్సును పెంపొందించడంలో మా నావికులు పోషించిన అమూల్యమైన సేవ మరియు కీలక పాత్రకు గుర్తింపుగా, వారం రోజుల పాటు వరుస కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ఈ ఈవెంట్‌లలో మర్చంట్ నేవీ ఫ్లాగ్ డే, సెమినార్‌లు, మెడికల్ క్యాంపులు, రక్తదాన డ్రైవ్‌లు మరియు మొదటి మరియు రెండవ ప్రపంచ యుద్ధాల సమయంలో తమ ప్రాణాలను త్యాగం చేసిన నావికులను గౌరవించే పదునైన పుష్పగుచ్ఛాలు ఉంచే కార్యక్రమం ఉన్నాయి.

ఈ వేడుకలలో ప్రధానమైనది ఏటా ఏప్రిల్ 5న నిర్వహించే ప్రధాన కార్యక్రమం. ఈ కార్యక్రమం మన నముద్ర పరిశ్రమ సాధించిన విజయాలను స్మరించుకోవడానికి మరియు మన దేశానికి అచంచలమైన అంకితభావంతో సేవలందించిన సాహసోపేత నావికులకు నివాళులర్పించేందుకు కేంద్ర బిందువుగా పనిచేస్తుంది.

గత 9 సంవత్సరాలలో, నావికుల సంఖ్య 140% పెరిగింది. 2014లో, చురుకైన భారతీయ నావికుల సంఖ్య 117,090, ఇది 2023లో 280,000. మారిటైమ్ ఇండియా విజన్ 2030 కింద, సముద్రంలో విద్య, పరిశోధన మరియు శిక్షణలో ప్రపంచ స్థాయి ప్రమాణాలను నెలకొల్పడం ద్వారా భారతదేశం ఒక ప్రధాన సముద్రయాన దేశంగా ఆవిర్భవించాలని ఆకాంక్షించింది. రంగం. భారతదేశం STCW కన్వెన్షన్ మరియు మారిటైమ్ లేబర్ కన్వెన్షన్ రెండింటికీ సంతకం చేసింది. భారతీయ నావికులు అంతర్జాతీయ నౌకాయాన ఉద్యోగాలలో 12% ఆక్రమించారు మరియు మారిటైమ్ విజన్ 2030 ఈ సంఖ్య 2030 నాటికి 20%కి చేరుకోవాలని సిఫార్సు చేసింది.

నేను లోకల్.. సీఎం, ఆయన అభ్యర్థి నాన్ లోకల్.. డీకే అరుణ

మహబూబ్‌నగర్, మార్చి 30:లోక్ సభ ఎన్నికల్లో మహబూబ్ నగర్ ఎంపీ స్థానానికి బీజేపీ అభ్యర్థిగా పాలమూరు బిడ్డగా మీ ముందుకు వచ్చా ఆశీర్వదించండి.. అభివృద్ధి పరిచయం చేస్తానని మాజీ మంత్రి, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ అభ్యర్థి డీకే అరుణ అన్నారు. పాలమూరు బిడ్డగా పదవులున్నా.. లేకపోయినా.. పాలమూరు ప్రజలతోనే ఉన్నా.. ప్రజల కష్టసుఖాల్లో, అభివృద్ధిలోనూ నేనున్నా.. దేశం కోసం మోడీ.. పాలమూరు కోసం అరుణమ్మ అనే నినాదాన్ని కార్యకర్తలంతా బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఇవాళ మాగనూర్, ఊట్కూర్ మండల కేంద్రాల్లో జరిగిన బీజేపీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఎవరెన్ని కుట్రలు చేసినా.. మరోసారి ప్రధాని కాబోయేది మోడీనే, అందులో నో డౌట్, బూత్ స్థాయికి కేంద్ర ప్రభుత్వ పథకాలను క్షేత్ర స్థాయికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

కేంద్ర ప్రభుత్వ పథకాల ఫలాలు అందుతున్న ప్రతి ఇంటికి వెళ్లాలి.. ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంకా ప్రతిపక్ష నేతగా మాట్లాడుతున్నారని, ప్రతి ఎన్నికల్లో డ్రామాలు చేయడంలో, మందిని మోసం చేయడంలో ఆయన దిట్ట అని ధ్వజమెత్తారు. అయన లోకల్ కాదు.. ఆయన అభ్యర్థి లోకల్ కాదు ఇక్కడొచ్చి డ్రామాలు ఆడితే ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. స్థానిక సమస్యలు తనకు పూర్తిగా తెలుసని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ గెలుపును ఎవరూ అడ్డుకోలేరని డీకే అరుణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య, మాగనూరు ఎంపీపీ శ్యామలమ్మ, బీజేపీ నాయకులు ఎం.భాస్కర్, కె.సోమశేఖర్ గౌడ్, కర్ని స్వామి, నారాయణ, శ్రీనివాసులు, బలరాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నాది లంచాలు లేని పాలన- జగన్

-వివక్ష లేకుండా అందరికీ నగదు బదిలీ
-గ్రామాల అభివృద్ధికి కోట్లాది రూపాయిలు నిధులు
-గ్రామ స్వరాజ్యం లక్ష్యంతో పని చేశా..
-తుగ్గలి సిద్ధం సభలో జగన్

అమరావతి, మార్చి 30:కర్నూలు: గతంలో లంచాల పాలన ఉండేదని.. గత 58 నెలలుగా వివక్ష లేకుండా పాలన కొనసాగుతోందని-ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మేమంతా సిద్ధం సీఎం జగన్ బస్సు యాత్ర శనివారం ఉదయం తుగ్గలికి చేరుకుంది. అక్కడి ప్రజలతో సీఎం జగన్ ముఖాముఖి నిర్వహించారు. ఈ 58 నెలల పాలనలో గ్రామాల్లో అభివృద్ధి జరిగిందన్నారు.. తుగ్గలి, రాతన పరిధిలో 10వేల జనాభా ఉందని, ఈ రెండు గ్రామాల సచివాలయాల పరిధిలో అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి నగదు జమ చేశామన్నారు. గతంలో ఏ పథకం కావాలన్నా లంచాలు అడిగే పాలన చూశారని, కానీ, వైఎస్సార్‌సీపీ పాలనలో కులం, మతం, ప్రాంతం చూడకుండా సాయం చేశామన్నారు.బటన్ నొక్కడం ద్వారా.. నేరుగా తుగ్గలి, రతన గ్రామాల్లో 95శాతం ఇళ్లకు లబ్ధి చేకూరిందన్నారు. జగన్నన్న విద్యాదీవెన ద్వారా రెండు గ్రామాలకు రూ.2 కోట్లకు పైగా నిధులు అందించామని చెప్పారు. ఒక్క తుగ్గలి పరిధిలో వివిధ పథకాల రూపంలో రూ. 29 కోట్ల 65 లక్షల నిధులు మంజూరు చేశామని గుర్తు చేశారు. . రాతన గ్రామానికి పథకాల రూపంలో రూ. 26 కోట్లు 59 లక్షలు అందజేశామని, అలాగే మనకు ఓటు వేయని వారికి కూడా సంక్షేమ పథకాలు అందించామని గుర్తు చేశారాయన.

ఇంకా జగన్ ఏమన్నారంటే..

-గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం చేసి చూపిస్తున్నాం
-గత ప్రభుత్వం హయాంలో జన్మభూమి కమిటీలదే రాజ్యం
-వలంటీర్ల ద్వారా ప్రతీ పథకం ఇంటి వద్దకే అందేలా చూస్తున్నాం
-లంచాలు, వివక్ష లేకుండా సంక్షేమం ఇస్తున్నాం
-ప్రతి ఇంటి తలుపు తట్టి సంక్షేమం అందించాం
-గత ప్రభుత్వానికి మన ప్రభుత్వానికి తేడా గమనించండి
-రైతు భరోసా, ఆర్బీకేల ద్వారా రైతన్నలకు అండగా ఉన్నాం
-విద్యావిధానంలో మార్పు తీసుకొచ్చాం
-ఆరోగ్యశ్రీ పరిధి విస్తరించాం
-నాడు-నేడుతో బడుల రూపురేఖలు మారాయి
-ప్రతీరంగంలో.. ప్రతీ దశలోనూ మార్పు కనిపిస్తోంది
- మంచి కొనసాగాలంటే మీ బిడ్డకు తోడుగా ఉండండి.

మా ఎమ్మెల్యేలను టచ్ చేస్తే మీ ప్రభుత్వం కూలిపోతుంది: ఏలేటి మహేశ్వర్ రెడ్డి

హైదరాబాద్, మార్చి 30: తెలంగాణలో బీజేపీ ఎమ్మెల్యేలను టచ్ చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం కూలడం ఖాయమని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి హెచ్చరించారు. అలాగే, తాము గేట్లు ఎత్తితే 48 గంటల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండదంటూ సంచలన కామెంట్స్ చేశారు.కాగా, ఏలేటి మహేశ్వర్ రెడ్డి శనివారం మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న వసూళ్ల చిట్టా తమ దగ్గర ఉందన్నారు. హైదరాబాద్ డబ్బులు దేశ రాజకీయాల కోసం కాంగ్రెస్ వినియోగిస్తోందన్నారు.

రంజిత్ రెడ్డిపై గతంలో రేవంత్ చేసిన ఆరోపణలు ఏమయ్యాయి. అప్పుడు రంజిత్ రెడ్డి అవినీతి చేశారని చెప్పిన రేవంత్ ఇప్పుడు ఎన్నికల్లో ఆయనకు ఓటు వేయాలని ఎలా అడగతారు ?. రాష్ట్రంలో బీజేపీ ఎమ్మెల్యేలను టచ్ చేసి చూడండి ఏం జరుగుతుందో మీకే తెలుస్తుందన్నారు. తమ పార్టీ గేట్లు ఎత్తితే 48గంటల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండదన్నారు. నితిన్ గడ్కరీ వద్దకు వెళ్లి షిండే పాత్ర పోషిస్తానని కోమటిరెడ్డి అన్నది వాస్తవమన్నారు. అయితే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై ఎవరికీ నమ్మకం లేదన్నారు.

జనం నోట ఇదే మాట .. ఈ రెండింటి మధ్యే ఎన్నికల యుద్ధం

అమరావతి, మార్చి 30: రాష్ట్రంలో ఈసారి ఎన్నికలు హోరా హోరీగా జరగ బోతున్నాయి. ఇప్పటికే ఆ వాతావరణం కన్పిస్తోంది. విమర్శలు, ప్రతివిమర్శలు, ఆరోపణలు, నిందలు, నిష్ఠూరాలు.. పరిమితి దాటి పతాకస్థాయికి చేరుతున్నాయి. నిన్న మొన్నటిదాకా విమర్శల్లో వాడిన భాష, ఆరోపణల్లో పసపైనే అందరూ మాట్లాడేవారు. కానీ ఇప్పుడు నేతలతోపాటు ఓటర్లూ రాజకీయాలపై రచ్చబండల్లో చర్చలు మొదలుపెట్టేశారు.

ఈసారి ఎన్నికలపై వారు ఒక అభిప్రాయానికి వచ్చేశారు. వారి దృష్టిలో ఈసారి ఎన్నికలు ఇద్దరి మధ్యే.. రెండు అంశాల మధ్యే. ఒకరు అధికార పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి.. అతడితో తలపడుతున్నది టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు రెండో వ్యక్తి. ఇక కూటమి పక్షాలు, నేతలు ప్రధాన వివక్ష పార్టీ అస్త్రశస్త్రాలుమాత్రమే.

అలాగే, ఈ ఎన్నికల్లో ప్రధాన అంశాలు.. రెండే. ఒకటి అధికార వైసీపీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, వాటిని ప్రజలకు చేరవేస్తున్న వాలంటీర్ల వ్యవస్థ, ప్రజల చెంతకు చేరిన సచివాలయ వ్యవస్థ, సెంటిమెంట్? దీనిని ప్రజలు, ఓటర్లు విశ్వసిస్తే వైసీపీదే హవా. వైసీపీ అధినేత వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి రెండోసారి అధికారంలోకి రావడం ఖాయం. అలాకాక, విధ్వంస పాలకుడు అంటూ జగన్‌పై చేస్తున్న ప్రచారం, అతడి నుంచి రాష్ట్రానికి విముక్తి కావాలంటూ టీడీపీ కూటమి చేస్తున్న ఆరోపణలు, వారి అభివృద్ధి నినాదం, టీడీపీ అధినేత రాజకీయ, పాలనానుభవం అక్కరకొస్తాయని ప్రజలు అనుకుంటే.. సైకిల్‌దే సవారీ. ఈ రెండు అంశాల్లో? ఈ ఇద్దరు నాయకుల్లో ప్రజలు ఎవరివైపు మొగ్గితే వారిదే అధికారం. ఈ ఎన్నికల్లో ఆ రెండు అంశాలు, ఆ ఇద్దరు నేతలు మినహా మిగతావేవీ కీలకం కాదు. ఎన్నికలవేళ ఇక నేతలు, పార్టీల టక్కుటమార విద్యలు, గజకర్ణగోకర్ణ మాయలు, తాయిలాలు.. డబ్బు, అభ్యర్థుల ప్రభావం, వ్యూహాలు, సర్వేలు అనేవి తుదితీర్పునకు కారణాలు కానేకావు. ఇదీ సగటు ఆంధ్రుడి అంతరంగం.

రాజకీయాలపై సామాన్యుడి మనసులోని మాట..

రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గరపడే కొద్దీ రాజకీయ సమీకరణలు రోజుకో మలుపు తిరుగుతూ ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను హీటెక్కిస్తున్నాయి. పరుసగా రెండవసారి అధికారాన్ని సొంతం చేసుకోవాలని వైసీపీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తనదైన శైలిలో 'మేమంతా సిద్ధం' అంటూ పావులు కదుపుతున్నారు. గత ఎన్నికల్లో చేజారిన అధికారాన్ని తిరిగి సొంతం చేసుకోవాలని టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 'ప్రజాగళం'తో ఎన్నికల యుద్ధంలోకి దిగారు. 2019 ఎన్నికల్లో టీడీపీ ఘోర పరాభావాన్ని చవిచూసింది. రాష్ట్ర విభజన తర్వాత ఏపీకి జరిగిన ఎన్నికల్లో టీడీపీ అధికారాన్ని సొంతం చేసుకున్నప్పటికీ ఆ తర్వాత జరిగిన 2019 ఎన్నికల్లో ఓటమి పాలైంది. వైసీపీ రికార్డు స్థాయిలో విజయం సాధించింది.

అయితే, గడిచిన ఐదేళ్లుగా టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అధికార పార్టీపై తనదైన శైలిలో పోరాటం చేస్తూ రాష్ట్రంలో తెలుగుదేశానికి మరింత బలాన్ని అందించేలా పనిచేస్తూ వస్తున్నారు. ఆ దిశగా పార్టీ శ్రేణులను నిరంతరం ఉత్తేజపరుస్తూ వైసీపీ ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై యుద్ధం చేస్తూ వస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో సూపర్ సిక్స్ అంశాలనే గెలుపు మంత్రంగా మలచుకుని ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా చంద్రబాబు దూకుడుగా ముందుకు సాగుతున్నారు. ఈ నేపథ్యంలోనే జగన్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని ఆయన నుంచి రాష్ట్రానికి విముక్తి కల్పించి ఆగిన అభివృద్ధిని తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక పూర్తి చేసి చూపిస్తానంటూ ఆయన అభివృద్ధి మంత్రంతో ప్రజల్లోకి వెళ్లారు. అయితే ప్రస్తుత ఎన్నికల సమరంలో చంద్రబాబు మంత్రం హిట్ అయితే మాత్రం టీడీపీకి తిరుగుండదు. రాష్ట్రంలో మరోసారి టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అధికారాన్ని సొంతం చేసుకోవడం ఖాయమన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది. పల్లెల్లో ఎవరి నోట విన్నా ఇదే అంశంపై చర్చ నడుస్తోంది. మరీ.. చంద్రబాబు మంత్రం ఫలిస్తుందో.. లేదో ఎన్నికల వరకు వేచి చూడక తప్పదు. రాష్ట్రంలో గ్రామస్థాయి నుంచి బలమైన శక్తిగా పాతుకుపోయిన వైసీపీని ప్రస్తుత ఎన్నికల్లో ఇంటికి పంపాలన్న పట్టుదలతో చంద్రబాబు నాయుడు జనసేన, బీజేపీలతో కలిసి కూటమిగా ఏర్పడ్డారు. అయితే సీఎం జగన్ మాత్రం ప్రజలకిచ్చిన ప్రతి హామీని నెరవేర్చారు.. ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ ఫలా లన్నింటినీ అందిస్తూ వచ్చారు. ప్రత్యేకించి వాలంటీర్ వ్యవస్థ పైనే ఆయన ఆశలన్నీ పెట్టుకున్నారు. ఖచ్చితంగా సార్వత్రిక ఎన్నికల్లో తాను నమ్ముకున్న సంక్షేమమే శ్రీరామరక్షగా నిలుస్తుందన్న ధీమాతో ఉన్నారు. ఎన్నికల ప్రచారంలోనూ ఆయన బలంగా పదేపదే ఇదే అంశాన్ని ప్రజలకు వివరిస్తున్నారు. తానెప్పుడు తప్పు చేయ లేదని, ప్రజల కోసం ఇచ్చిన ప్రతి మాటను నిలుపుకున్నానని చెబుతూ వస్తున్నారు. ఆ దిశగానే వాలంటీర్ వ్యవస్థ, సంక్షేమంపై ప్రజల్లో జోరుగా చర్చ సాగుతోంది. ఎన్నికల్లో ఈ రెండు అంశాలు పనిచేస్తే మాత్రం మరోసారి జగన్ హవానే సాగనుంది. రాజకీయ విశ్లేషకుల్లో కూడా ఇదే అభిప్రాయం వ్యక్తమవుతోంది. వైసీపీ వర్గాల్లో కూడా వాలంటీర్ వ్యవస్థ పైనే బలమైన నమ్మకాన్ని, విశ్వాసాన్ని కల్పిస్తున్నాయి.

చదువు సంస్కారాలే ఉన్నతికి సోపానాలు - లయన్ కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి

హైదరాబాద్, మార్చి 30: విద్యార్థి దశలో నేర్చుకున్న చదువు సంస్కారాలే ఉన్నతికి సోపానాలని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు, విశ్రాంత ప్రిన్సిపల్ లయన్: కెప్టెన్: డా: బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ రోజు సిరిసిల్ల సమీపాన బద్దనపల్లి ప్రభుత్వ సాంఘీక సంక్షేమ పాఠశాల, జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన మెంటరింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ క్రమశిక్షణ కలిగిన దినచర్యలతో స్మార్ట్ వర్క్ చేస్తూ విద్యలో రాణించాలని సూచించారు. విద్యతో పాటు వివేకంతోడైన యువత వివేకానందుడి వారసులు అవుతారని అభిప్రాయపడ్డారు. సద్భావనలతో సత్కార్యాలు జరుగుతాయి, సత్కార్యాలతో ఉత్తమ అలవాట్లు, ఉత్తమ అలవాట్లతో ఆకర్షణీయ వ్యక్తిత్వం అలవడుతుందని, వ్యక్తిత్వంతో లక్ష్య సాధన సుసాధ్యం అవుతుందని తెలిపారు. లక్ష్య సాధనకు పటిష్ట ప్రణాళిక, ప్రయాస అవసరం అవుతాయని పేర్కొన్నారు. పాఠశాల విద్య రేపటి ఉన్నత చదువులకు పునాదిగా ఉపయోగపడుతుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డి. పద్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో 150 మంది బాలికలు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ముఖ్య అతిథిని పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. డా మధుసూదన్ రెడ్డి రచించిన పలు పుస్తకాలను పాఠశాల లైబ్రరీకి ఉచితంగా అందజేశారు.

కాంగ్రెస్‌లో చేరిన బీజేపీ నాయకురాలు తేజస్విని గౌడ

న్యూఢిల్లీ, మార్చి 30:కర్ణాటకకు చెందిన బీజేపీ నాయకురాలు తేజస్విని గౌడ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన ఆమె, నెల తర్వాత తిరిగి సొంతగూటికి చేరుకున్నారు. శనివారం ఢిల్లీలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్, మీడియా, ప్రచార విభాగం అధినేత పవన్ ఖేరా సమక్షంలో ఆ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బీజేపీపై తేజస్విని గౌడ మండిపడ్డారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్య విలువలపై ఆ పార్టీకి నమ్మకం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ మాటల్లో కాకుండా చేతలను నమ్ముతుందని అన్నారు. చరిత్ర ఉన్న కాంగ్రెస్‌లోకి తిరిగి వచ్చిన తాను పూర్తి చిత్తశుద్ధితో పార్టీ కోసం పని చేస్తానని అన్నారు.

కాగా, మాజీ జర్నలిస్ట్ అయిన తేజస్విని గౌడ 2004 నుంచి 2009 వరకు కాంగ్రెస్ ఎంపీగా ఉన్నారు. బెంగళూరు రూరల్ స్థానం నుంచి మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడపై ఆమె గెలిచారు. అయితే 2014లో కాంగ్రెస్ పార్టీని వీడిన ఆమె బీజేపీలో చేరారు. 2018లో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత ఎమ్మెల్సీగా ఉన్నారు. ఈ ఏడాది జూన్‌తో ఎమ్మెల్సీ పదవి ముగియనుండగా గత నెలలో శాసన మండలి సభ్యత్వానికి ఆమె రాజీనామా చేశారు. శనివారం తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు.

రైతన్నలకు కేసీఆర్ భరోసా! రేపటి నుంచి పల్లె పల్లెకూ గులాబీ బాస్

నల్లగొండ, మార్చి 30:ఉమ్మడి నల్లగొండ జిల్లాలో జరిగిన పంట నష్టం వివరాలను స్వయంగా తెలుసుకునేందుకు మాజీ సీఎం, గులాబీ బాస్ కేసీఆర్ రంగంలోకి దిగారు. జిల్లాకు చెందిన మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి వారం రోజులుగా ఎండిన పంటపొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి దీనికి సంబంధించిన నివేదికను అధినేతకు అందజేశారు.. దీంతో స్వయంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి రైతులకు భరోసా కల్పించేందుకు కేసీఆర్? కదలి రానున్నారు.

రేపు కేసీఆర్ ఉదయం 9 గంటలకు బయలుదేరి వయ భువనగిరి మీదుగా జనగామ వెళ్తారు?.మొదట దేవరుప్పుల లో ఎండిన పంటలను పరిశీలిస్తారు?ఆ తర్వాత సూర్యాపేట జిల్లా లోని అర్వపల్లి ,తుంగతుర్తి మండలాల్లో ఎండిన పొలాలను పరిశీలిస్తారు.. ఆ తర్వాత సూర్యాపేట పట్టణంలో ని జనగామ రోడ్ లో పంటలను పరిశీలిస్తారు. ఆ తర్వాత సూర్యాపేట లో ప్రెస్ మీట్ నిర్వహిస్తారు. అక్కడి నుండి హాలియ మిర్యాలగూడ రోడ్ పక్కన ఉన్న సాగర్ ఆయకట్టు లో ఎండిన పొలాలను పరిశీలించి హైదరాబాద్ వెళ్తారు.

ఇక.. నల్గొండ జిల్లా తర్వాత వరంగల్ ,మెదక్, రంగారెడ్డి జిల్లాలోనూ కేసీఆర్ పర్యటించనున్నారు. క్షేత్ర స్థాయిలో రైతుల కష్టాలను చూసి, వారిలో ధైర్యాన్ని నింపనున్నారు. ఇదే సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు నిర్లక్ష్యాన్నికి గురవుతున్న తీరును ఎండగట్టనున్నట్టు తెలుస్తోంది.

కామారెడ్డి మున్సిపల్ పీఠం కాంగ్రెస్ కైవసం

కామారెడ్డి, మార్చి 30:కామారెడ్డి మున్సిపాలిటీ బీఆర్ఎస్ చేజారింది. కామారెడ్డి బీఆర్ఎస్ మున్సిపల్ చైర్ పర్సన్ నిట్టు జాహ్నవిపై పెట్టిన అవిశ్వాసం నెగ్గింది. దీంతో ఆమె చైర్మన్ పదవిని కోల్పోయారు. కొత్త మున్సిపల్ చైర్ పర్సన్‌గా కాంగ్రెస్ కౌన్సిలర్ గడ్డం ఇందుప్రియ ఎన్నికయ్యారు.

బీఆర్ఎస్ పార్టీకి చెందిన జాహ్నవిపై సొంత పార్టీ కౌన్సిలర్లే తిరుగుబాటు చేశారు. 9 మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీకి సహకరించారు.49 మంది కౌన్సిలర్లకు గాను 27 మంది అవిశ్వాసానికి మద్దతుగా నిలిచారు. ఇందులో 9 మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లు. వారు వెళ్లిపోగా బీఆర్ఎస్‌కు 16 మంది ఉన్నారు. బీజేపీకి చెందిన ఆరుగురు కౌన్సిలర్లు అవిశ్వాసానికి హాజరు కాలేదు. అవిశ్వాసానికి మద్దతుగా చేతులు లేపిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారని తెలుస్తోంది. కొత్త మున్సిపల్ చైర్ పర్సన్‌గా ఎన్నికైన ఇందుప్రియ కామారెడ్డి 8వ వార్డు కౌన్సిలర్‌గా ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆమె బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు.

మట్కాపై ఉక్కు పాదం- ఎస్పీ గౌస్ అలం

ఆదిలాబాద్, మార్చి 30:జిల్లాలో మట్కా నిర్మూలనే లక్ష్యంగా ఇక ఉక్కు పాదం మోపనున్నట్టు అదిలాబాద్ ఎస్పీ గౌస్ అలం తెలిపారు. మట్కా నేరస్థులపై పీడీ యాక్ట్ కేసు నమోదు చేసేలా యోచిస్తున్నట్టు తెలిపారు. శనివారం ఆదిలాబాదులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ.. యువత ఆన్లైన్ గేమ్ లకు, మట్కాకు బానిస కాకుండా ఉండాలనీ, జీవితాలను బుగ్గిపాలు చేసుకోవద్దన్నారు. మట్కా జూదం ఆడుతున్న 9 మందిని అరెస్ట్ చేసి మట్కా చిట్టీ లు, రూ. 32,750ల నగదు స్వాధీనం చేసుకొని జైనథ్ భీంపూర్ లలో 11మందిపై కేసులు నమోదు చేశామన్నారు.యువత, జిల్లా ప్రజలు మట్కాపై ఆకర్షితులు కాకుండా జిల్లా వ్యాప్తంగా మట్కా నిర్మూలనే లక్ష్యంగా పకడ్బందీగా చర్యలను తీసుకుంటున్నట్లు ఎస్పీ తెలిపారు.ఈసందర్భంగా బీంపూర్, జైనథ్ పోలీస్ స్టేషన్ నందు నమోదైన కేసుల వివరాలను వెల్లడిస్తూ ఈ సంవత్సరం 12 కేసుల్లో 41 మంది వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి దాదాపు లక్ష రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఆదిలాబాద్ జిల్లా మహారాష్ట్రకు ఆనుకొని ఉన్నందున బార్డర్ కి అవతల వైపు ఉన్న నేరస్తులు జిల్లాలో తరచూ మట్కా నిర్వహించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. గత సంవత్సరం 43 మట్కా కేసులను నమోదు చేసి 116 వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.6,54,660ల నగదును స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. మట్కాతో సంబం ధం ఉన్న తలమడుగు మండలంకు చెందిన సత్యనారాయణ, హెచ్ కిషన్, ఆదిలాబాద్ కు చెందిన సయ్యద్ రజియుద్దీన్ లరె అరెస్ట్ చేశామని తెలిపారు. అశోక్ సామ్రాట్ పరారీలో ఉన్నారని ఎస్పీ తెలిపారు. మీడియా సమావేశంలో ఆదిలాబాద్ డీఎస్పీ లక్కాడి జీవన్ రెడ్డి, రూరల్ సీఐ ఎస్ఐలు పాల్గొన్నారు.

రూ. 10 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ మీర్‌పేట ఎస్సై

హైదరాబాద్, మార్చి 30:లంచం కేసులో మరో ప్రభుత్వ అధికారి అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలోని మీర్‌పేట పోలీస్‌స్టేషన్ లో ఎస్సైగా పనిచేస్తున్న బొడ్డుపల్లి సైదులు లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు. శనివారం ఏసీబీ అధికారులకు అందిన సమాచారం మేరకు పోలీసుస్టేషన్‌లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. బాలాపూర్ మండలం గుర్రంగూడ గ్రామానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి మదాని సుభాష్ నుంచి ఎస్సై సైదులు రూ. 10 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

నజముద్దీన్ అనే వ్యక్తి పెట్టిన కేసుపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఉండేందుకు గాను ఎస్సై లంచం డిమాండ్ చేశాడు. ఈ మేరకు బాధితుడు ఏసీబీని ఆశ్రయించగా అధికారులు దాడులు చేసి పట్టుకున్నారు. ఎస్సైపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి నాంపల్లిలోని ఏసీబీ కోర్టు ముందు ప్రవేశపెట్టామని ఏసీబీ అధికారులు వెల్లడించారు.

సీఎం ఇంటి వద్ద వ్యక్తి హల్చల్.. ఆత్మహత్యాయత్నం..

హైదరాబాద్, మార్చి 30:సీఎం రేవంత్ రెడ్డి నివాసం వద్ద గందరగోళం నెలకొంది. ఓ వ్యక్తి శనివారం మధ్యాహ్నం హల్చల్ చేశాడు. ఒంటిపై డీజిల్ పోసుకొని ఆత్మహత్యా యత్నం చేశాడు. రేవంత్ రెడ్డితో పాటు టీడీపీ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన తనకు తగిన గుర్తింపు ఇవ్వట్లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. అందుకనే తాను చనిపోవాలని అనుకున్నట్టు తెలిపాడు.

ఒంటిపై డీజిల్ పోసుకొని ఆత్మహత్య చేసుకునే యత్నం చేశాడు. అతడిని అదుపులోకి తీసుకున్న సెక్యూరిటీ సిబ్బంది.. వెంటనే ఆస్పత్రికి తరలించారు. కాగా, ముఖ్యమంత్రి తనకు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని అతను ఈ చర్యకు పాల్పడ్డట్టు తెలిపాడు. కాంగ్రెస్ పార్టీలోకి కొత్తగా వచ్చిన వారికి ప్రాధాన్యం ఇస్తున్నారు.. తనలాంటి కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని, అందుకే ఆత్మహత్యాయత్నం చేసినట్లు భూపాలపల్లికి చెందిన కాంగ్రెస్ నేత కృష్ణ సాగర్ పేర్కొన్నాడు. దీనిపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్

ఆదిలాబాద్, మార్చి 30:ఆదిలాబాద్ జిల్లాలో బీఆర్ఎస్‌కు బిగ్ షాక్ తగిలింది. మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ కాంగ్రెస్‌లో చేరారు. ఆయనకు ఏఐసీసీ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, పెద్దపల్లి అభ్యర్థి వంశీకృష్ణ పాల్గొన్నారు.

అలాగే మరోవైపు ఇవాళ గ్రేటర్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కాంగ్రెస్ గూటికి చేరబోతున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు సమాచారం. మేయర్ బాటలోనే మరో పది మంది కార్పొరేటర్లున్నట్లు సమాచారం.

ఏ ఒక్క హామీని అమలు చేయని కాంగ్రెస్: రాగిడి లక్ష్మారెడ్డి

-మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

హైదరాబాద్, మార్చి 30:కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిందని.. కానీ ఏ ఒక్క హామీని సరిగ్గా అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి విమర్శించారు. రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి నియోజకవర్గం అభివృద్ధికి తోడ్పాటునందించాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కోరారు.శుక్రవారం మహవీర్ హరిణ వనస్థలి నేషనల్ పార్కులో రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మార్నింగ్ వాక్ నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిందని.. రాబోయే రోజుల్లో తప్పకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు.

రోడ్డు ప్రమాదంలో 15 ఏండ్ల బాలుడి దుర్మరణం.. బైక్ ఇచ్చిన వ్యక్తిపై కేసు

హైదరాబాద్, మార్చి 30: రోడ్డు ప్రమాదంలో 15 ఏండ్ల బాలుడు మరణించాడు. ఈ ఘటన బంజారా హిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. కిషన్‌బాగ్ ప్రాంతానికి చెందిన మహ్మద్ యాకూబ్ ఖాన్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అతడి కుమారుడు మహ్మద్ ఇమ్రాన్‌ఖాన్ (15) తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. అతడి ఇంటి పక్కన నివాసముంటున్న హలీముద్దీన్ ఏసీ మెకానిక్. గురువారం మధ్యాహ్నం మౌలాలిలో ఏసీ రిపేర్ కోసం హలీముద్దీన్ బయలుదేరుతున్న సమయంలో.. తనతో పాటు బైక్‌పై ఇమ్రాన్ ఖాన్‌ను కూడా తీసుకెళ్లాడు. కొంతదూరం వెళ్లిన తర్వాత.. హలీముద్దీన్ తన బైక్‌ను ఇమ్రాన్‌కు ఇచ్చాడు.

బంజారాహిల్స్ రోడ్ నం. 1లో వెనుక నుంచి వచ్చిన ఓ బైక్.. ఇమ్రాన్ నడిపిస్తున్న బైక్‌ను ఓవర్‌టేక్ చేయడంతో ఆందోళనకు గురైన ఇమ్రాన్ బైక్ అదుపుతప్పింది. ఈ ప్రమాదంలో బైక్ నడిపిస్తున్న ఇమ్రాన్‌కు తీవ్రగాయాలు కావడంతో సమీపంలోని మహావీర్ ఆస్పత్రిలో చేర్పించగా.. చికిత్స పొందుతూ సాయంత్రం మృతి చెందాడు. మైనర్ అయిన తన కొడుకుకు బైక్ ఇచ్చి ప్రమాదానికి కారణమైన హలీముద్దీన్‌పై చర్యలు తీసుకోవాలంటూ మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదుతో.. కేసు నమోదు చేసిన బంజారాహిల్స్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

నేటి నుంచి గడపగడపకు కాంగ్రెస్- ప్రారంభించనున్న షర్మిల..

అమరావతి, మార్చి 30:ఏపీ కాంగ్రెస్ ఇవాళ్టి నుంచి రాష్ట్రంలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనుంది. గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని విజయవాడలో ప్రారంభించనున్నారు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల.

ఎన్నికల ప్రచారంలో భాగంగా గడప గడపకు కాంగ్రెస్ పార్టీ పేరుతో కాంగ్రెస్ శ్రేణులు ఎన్నికల ప్రచారంలో షర్మిల పాల్గొననున్నారు. ఇప్పటికే ప్రకటించిన ఎన్నికల హామీలైన డిక్లరేషన్లను ప్రజల్లోకి తీసుకుని వెళ్లేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసింది ఏపీ కాంగ్రెస్. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టబోతున్న గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో వైఎస్ షర్మిల పాల్గొననున్నారు.

మోదీ ప్రభుత్వ అప్రకటిత ఎమర్జెన్సీలో భాగమే కేజ్రీవాల్ అరెస్ట్ : ఆప్ కన్వీనర్ సుధాకర్

హైదరాబాద్, మార్చి 30: ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్ మోదీ ప్రభుత్వ అప్రకటిత ఎమర్జెన్సీలో భాగమేనని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ఆరోపించారు. ఈ నెల 31న ఆప్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'ఛలోఢిల్లీ' వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య బద్ధంగా ప్రతిపక్షాలతో పోరాడే దమ్ములేక ప్రధాని నరేంద్ర మోదీ అణిచివేత రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. దర్యాప్తు సంస్థల ముసుగులో ప్రతిపక్ష పార్టీలను, మీడియాతో సహా అన్ని సంస్థలను బంధించి నియంతృత్వ పాలన కొనసాగిస్తున్నాడని ఆరోపించారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన కేజ్రీవాల్‌ను చట్టవిరుద్ధంగా ఈడీ చేత అరెస్ట్ చేయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.బీజేపీ తన పైశాచిక చర్యల్లో భారత ప్రజాస్వామ్యాన్ని అణిచివేయడానికి కుట్ర ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆప్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు బుర్రా రాముగౌడ్, మహిళా విభాగం అధ్యక్షురాలు హేమ జిల్లోజు, ప్రధాన కార్యదర్శి నర్సింగ్ జమున గౌడ్, అధికార ప్రతినిధి జావేద్ షరీఫ్, దివ్యాంగ విభాగం కన్వీనర్ దర్శనం రమేష్, నాయకులు కొడంగల్ శ్రీనివాస్, మౌనిక పాల్గొన్నారు.

చెడ్డీ గ్యాంగ్ మాదిరి ఇది వలసల గ్యాంగ్ : ఎర్రోళ్ల శ్రీనివాస్

హైదరాబాద్, మార్చి 30:బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వెళుతున్న వారిపై రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ నిప్పులు చెరిగారు. చెడ్డీ గ్యాంగ్ మాదిరి ఇది వలసల గ్యాంగ్ అని విమర్శించారు. ఈ పదేండ్లు అన్ని రకాల పదవులు అనుభవించి, ఇవాళ పార్టీ మారుతున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు.

తీర్థయాత్రలు తిరిగి ఇంటికి వెళుతున్నాం అని కేకే అంటున్నారు. ఈ మాటలు వింటుంటే సిగ్గు అనిపిస్తుంది. రాజకీయాలు నేటి తరానికి ఆదర్శంతంగా ఉండాలి. మీకు టీఆర్ఎస్ పార్టీ తీర్థయాత్రలాగా కనబడుతుందా.. 85 ఏండ్ల వయసులో ఉన్న రాజకీయ కురవృద్ధులు ఇలా మాట్లాడం మంచిది కాదు. మరి కాంగ్రెస్ నుంచి కాశీకి పోతారు అది గుర్తుంచుకోండి. ఈ రాష్ట్రంలో పార్టీలు మారే నాయకులు కొంతమంది ఉంటారు. హైదరాబాద్‌లో చెడ్డీ గ్యాంగ్ మాదిరిగా ఇలా పార్టీలు మార్చే గ్యాంగ్ ఉంది. ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీలోకి వెళ్తుంటారు. అక్కడ కష్టపడి పని చేసే నాయకులకు అవకాశాలు రానివ్వకుండా వాటన్నింటినీ ఈ వలస నేతలు లాగేసుకుంటారు. కాబట్టి కాంగ్రెస్ పార్టీలో ఉండే యువ నాయకత్వం నిరసన వ్యక్తం చేయాలి. అధికారం కోసం మీరంతా కష్టపడ్డారు. కానీ ఇలా పార్టీలు మారే వారి వల్ల నష్టం కలుగుతుంది. రాజకీయ ద్రోహులు.. ఇలాంటి వారు ఎక్కడున్న ప్రమాదమే. రాజకీయాలకు కొత్తదనం తీసుకురావాలి కానీ.. ఇలా పార్టీలు మారి రాజకీయాలను భ్రష్టు పట్టించకూడన్నారు. నాయకులపై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లుతుందన్నారు.

కడియం మేధావి అనుకుంటే పొరపాటే..

కడియంను చూసి తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటున్నారు. కడియం శ్రీహరికి కేసీఆర్ అపారమైన గౌరవం ఇచ్చారు. కేసీఆర్ ప్రతిష్టను దెబ్బతీసేందుకు కుట్రపూరితంగా గత కొద్ది రోజుల నుంచి కడియం వ్యవహరించారు. తాను గొప్ప నాయకుడిని అని కడియం శ్రీహరి అనుకుంటున్నారు. సొంత ఇమేజీ మీద గెలిపించే శక్తి ఉందా..? వయసు పెరిగిన ప్రతి వ్యక్తి మేధావి అనుకుంటే పొరపాటు. దానికి కొన్ని విలువలు ఉంటాయి. మీకు రాజకీయంగా విలువలు ఉన్నాయకుంటే పొరపాటు. మీరంత స్వార్థపరులు, పవర్ బ్రోకర్లు. ఇలాంటి నాయకులకు ప్రజలే బుద్ధి చెబుతారు. ఎన్నిసార్లు గురించి ఏనాడూ మాట్లాడలేదు. వ్యక్తిగత జీవితంపైనే కడియం శ్రీహరికి ధ్యాస. టీడీపీలో ఉన్నప్పుడు కేడర్‌ను ఎదగనివ్వలేదు. బీఆర్ఎస్‌లో కూడా ఎదగనివ్వలేదు కడియం. ఇన్ని సంవత్సరాల నీ రాజకీయ జీవితం నీ పర్సనల్‌కు మాత్రమే ఉపయోగపడింది. ఇలాంటి వ్యక్తులను రాళ్లతో కొట్టిన పాపం లేదు. ఇది మంచి వాతావరణం కాదు. తెలంగాణ సమాజంలో విలువలతో కూడిన రాజకీయాలు ఉండాలి అని ఎర్రోళ్ల శ్రీనివాస్ పేర్కొన్నారు.

ఇతర బీఆర్ఎస్ నేతలు పార్టీ మారితే లేని అభ్యంతరం తన విషయంలో ఎందుకు

- తన రాజకీయ జీవితంలో ఒక్క అవినీతి ఆరోపణ లేదు : కడియం

వరంగల్ మార్చ్ 30 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లడంపై స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కీలక ప్రకటన చేశారు. స్టేషన్ ఘన్‌పూర్ కార్యకర్తలతో కడియం శ్రీహరి శనివారం నాడు సమావేశం అయ్యారు. పార్టీ మారుదామా వద్దా అని కార్యకర్తలను కడియం అడిగారు. బీఆర్ఎస్ పార్టీలోనే ఉంటే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోలేమని కడియంకు కార్యకర్తలు చెప్పారు. మీరు ఏ నిర్ణయం తీసుకున్నా మీ వెంటే ఉంటామని ఏక వాక్య తీర్మానాన్ని కడియం శ్రీహరి అనుచరులు చేశారు. అయితే కార్యకర్తల నిర్ణయాన్ని బట్టి తాను నడుస్తానని కడియం తెలిపారు.ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ.. తాను పార్టీ మారుతున్నానంటే బీఆర్ఎస్ పార్టీకి భయవెందుకని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలు పసునూరి దయాకర్, ఆరూరి రమేష్ పార్టీ మారితే లేని అభ్యంతరం తన విషయంలో ఎందుకని నిలదీశారు. తన రాజకీయ జీవితంలో ఒక్క అవినీతి ఆరోపణ లేదని చెప్పారు. తనపై ఒక్క పెట్టి కేసు కూడా లేదన్నారు. తన కుమార్తె కడియం కావ్యకు ఎంపీ టిక్కెట్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని తెలిపారు. ఉద్యమ కారులకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ చేసిందేమీ లేదన్నారు. తనకు వచ్చిన అవకాశాన్ని నియోజకవర్గ అభివృద్ధి కోసం ఉపయోగిస్తానని తెలిపారు. జిల్లాల్లో పక్క నియోజకవర్గాల్లో అభివృద్ధి జరిగిందని.. ఒక్క స్టేషన్ ఘన్‌పూర్ మాత్రమే వెనుకపడిందని కడియం శ్రీహరి అన్నారు.

ఆహ్వానం

కెవిఆర్ స్మారకోపన్యాస సభ

స్మారకోపన్యాసం
అంశం
చరిత్రతో సంభాషణ - వర్తమాన
అధ్యక్షత
చెంచయ్య
వక్త
కొప్పర్తి వెంకటరమణ మూర్తి
చరిత్ర కవి, విశ్లేషకులు

కెవిఆర్ పుస్తకావిష్కరణలు

అడవులు మండుతున్నాయి
ఆవిష్కర్త : వేములపల్లి రాధిక (జనసాహితి)



లూసన్ జీవితం, సాహిత్యం
ఆవిష్కర్త : రివేరా (విరసం)

లంచ్ : 1.30 గం.

31.03.2024, ఆదివారం, ఉ. 10.30 గం.
బాలోత్సవ్ భవన్, రాఘవయ్య పార్క్ దగ్గర, బందర్ రోడ్, విజయవాడ

కె.వి.ఆర్. - శారదాంబ స్మారక కమిటీ, విజయవాడ

చంద్రబాబు డైరెక్షన్‌లోనే పాత తెలుగు తమ్ముళ్ల పునరేకీకరణ..! రేవంత్‌పై ఎర్రోళ్ల శ్రీనివాస్ ధ్వజం

హైదరాబాద్, మార్చి 30:ఇవాళ తెలంగాణలో తెలుగు దేశం మాస్కు వేసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుంది అని బీఆర్ఎస్ నాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్ ఆరోపించారు. ప్రస్తుతం తెలంగాణలో జరుగుతున్నది రాజకీయ పునరేకీకరణ కాదు. పాత తెలుగు తమ్ముళ్ల పునరేకీకరణ.. వారంతా ఒక వేదిక మీదకు వస్తున్నారు.

కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టాలని చంద్రబాబు డైరెక్షన్‌లో ఈ చేరికలు నడుస్తున్నాయి. పోరాటాలు, ఉద్యమాలు, కేసులు బీఆర్ఎస్ పార్టీకి, కేసీఆర్‌కు కొత్తకాదు. భయపడేది లేదు అని ఎర్రోళ్ల శ్రీనివాస్ తేల్చిచెప్పారు. తెలంగాణ భవన్‌లో ఎర్రోళ్ల శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు.

కేసీఆర్ నాయతక్వంలో తెలంగాణ ఎంతో అభివృద్ధి జరిగింది.. అసలు నాకు కాంగ్రెస్ పార్టీ అంటే గిట్టనే గిట్టదని చెప్పిన కడియం శ్రీహరి ఇవాళ కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమవడం విడ్డూరంగా ఉందని శ్రీనివాస్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో కడియం అన్ని పదవులు అనుభవించారు. ఒక ముఖ్యమంత్రి పదవి మాత్రమే రాలేదు. రాజకీయం అంటేనే ఒక రైలు డబ్బాలాంటింది. ఎక్కేటోడు ఎక్కుతాడు దిగేటోడు దిగుతాడు. కానీ పదవులకు రాజీనామా చేసి వెళ్లాలని డిమాండ్ చేస్తున్నామని ఎర్రోళ్ల శ్రీనివాస్ పేర్కొన్నారు.

గతంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌లో చేరినప్పుడు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను శ్రీనివాస్ గుర్తు చేశారు. పార్టీలు మారే ఎమ్మెల్యేలను రాళ్లతో కొట్టి చంపండి అని రేవంత్ అన్నారు. పదవులకు రాజీనామా చేసి వస్తేనే పార్టీలోకి తీసుకుంటాం అన్నారు. రాజీనామాలు చేయకుండా పార్టీలో చేరితే ఆ నాయకుల ఇండ్ల ముందు చావు డప్పులు కొట్టిస్తాం అన్నాడు రేవంత్. మరి ఇవాళ పార్టీలు మారుతున్న ఎమ్మెల్యేల విషయంలో రేవంత్ ఈ రెండు బాధ్యతలు తీసుకోవాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ రెండు పనులు పూర్తయ్యాకనే కాంగ్రెస్‌లోకి చేర్చుకోవాలని డిమాండ్ చేశారు.

వారాహికి అనుమతి నిరాకరణ..

అమరావతి, మార్చి 30:జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఎన్నికల ప్రచారానికి పెద్ద షాక్ తగిలింది. పిఠాపురంలో పవన్ పర్యటనను అధికారులు అడ్డుకున్నారు. వారాహి వాహనానికి అధికారులు అనుమతి నిరాకరించారు.. చిన్న వాహనాలను మాత్రమే అనుమతిస్తామని అధికారులు వెల్లడించారు. దీంతో అధికారుల తీరుపై జనసేన శ్రేణులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పిఠాపురంలో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార సభలో పవన్ కల్యాణ్ వారాహి వాహనం వదిలి.. మినీ డీసీఎంపై ప్రసంగించేందుకు సిద్ధమయ్యారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన అస్తవ్యస్తం- కొప్పుల ఈశ్వర్

-పంటలు ఎండుతున్నా.. కనిపించట్లేదా..
-20లక్షల ఎకరాల్లో ఎండిన పంటలు
-ఎకరాకు రూ. 25వేలు పరిహారం ఇవ్వాలి..
-రైతులకు అండగా బీఆర్ఎస్
-మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్
-పెద్దపల్లిలో 36 గంటల రైతు నిరసన దీక్ష

కరీంనగర్, మార్చి 30: ఎన్నికల ముందు చెప్పిన మాయమాటలను నమ్మి ప్రజలు ఓట్లేసి గెలిపిస్తే.. అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ పాలన అస్తవ్యస్తంగా మారిందని మాజీ మంత్రి, పెద్దపల్లి బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. రాష్ట్రంలో సాగునీరు అందక ఎండుతున్న పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ.. పెద్దపల్లి బీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అధ్యక్షతన జిల్లా పార్టీ కార్యాలయంలో శనివారం 36 గంటల నిరసన దీక్షను కొప్పుల ప్రారంభించి దీక్షలో పాల్గొన్నారు.

ఈసందర్భంగా మాట్లాడుతూ రైతులకు సాగు నీరందక సుమారు 20లక్షల ఎకరాలకు పైగా పంటలు ఎండిపోయాయని తెలిపారు. ఎండిన పంటలను చూసి రైతులు కంట కన్నీరు పెడుతున్నా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కనిపించట్లేదా.. అని నిలదీశారు. పంటలు ఎండుతున్నా సాగునీరు సరిపడా ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. తక్షణమే పంటలకు సాగు నీరందించాలని, ఎండిన పంటలకు ఎకరాకు రూ. 25వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతు గోసను పట్టించుకోని కాంగ్రెస్ సర్కారుకు ప్రజలే తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. జిల్లాలో క్షేత్ర స్థాయిలో పర్యటించి ఎండిన పంటలను పరిశీలించామని, పెద్దపల్లి జిల్లాలో వెల ఎకరాలలో పంటలు ఎండిపోయాయని, రైతులకు భరోసా కల్పించి అండగా నిలిచేందుకే రైతులు నిరసన దీక్షను చేపట్టినట్లు పేర్కొన్నారు.

తమ దీక్షతోనైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు అధైర్య పడవద్దని, బీఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటించి ఎండిన పంటలను పరిశీలిస్తారని, రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని తెలిపారు. రైతులకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రజలకు అండగా ఉంటూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి తమవంతుగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ దీక్షలో మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, దాసరి మనోహర్‌రెడ్డి, బాల్క సుమన్, నాయకులు రఘువీర్ సింగ్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

ఎవరు ఎటు వెళ్లిన బీఆర్ఎస్‌కి నష్టం లేదు : మాజీ స్పీకర్ పోచారం

నారాయణఖేడ్ , మార్చి 30: ఎవరు వెళ్లిన బీఆర్ఎస్ నష్టం లేదని.. పార్టీలో ప్రస్తుతం గట్టి కార్యకర్తలు మాత్రమే మిగిలారని మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ మంజుశ్రీ రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు, మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. జహీరాబాద్ పార్లమెంట్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ పార్టీ మాయమాటలు నమ్మి ప్రజలు భ్రమతో ఓట్లు వేశారన్నారు. హామీల కోసం ప్రభుత్వ ఖజానా నుంచి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను, చేస్తున్న మోసాలను ప్రజల్లో ప్రచారం చేయాలన్నారు. బీజేపీ పదేళ్ల పాలనలో ప్రజల కోసం ఒక్క పని చేయలేదని.. దేశానికి బీజేపీ చేసింది శూన్యమన్నారు. కులాలు, మతాలను అడ్డం పెట్టుకొని బీజేపీ రాజకీయం చేస్తుందని ఆరోపించారు.

ఈడీ, సీబీఐ, ఐటీలను ఉపయోగించి ప్రతిపక్షాలను వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు ఎంపీలు ఉండి జహీరాబాద్ ప్రాంతానికి చేసింది ఏమీ లేదన్నారు. ఎంపీగా ఉండి స్వార్థం కోసమే.. వ్యాపారాలు చేసుకోవడానికి తప్ప ప్రజల కోసం చేసిందేమీ లేదన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ మాట్లాడుతూ బీజేపీ, కాంగ్రెస్ కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు. కార్యకర్తలు తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో వచ్చే ఎన్నికల్లో పోరాడి గెలిపించాలని పిలుపునిచ్చారు. పార్లమెంట్ వేదికగా జహీరాబాద్ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. జహీరాబాద్ ప్రాంత ప్రజల గొంతుకనై పోరాడుతానన్నారు.

యాదగిరిగుట్టలో తాత్కాలిక షెడ్డు నిర్మాణానికి రూ.11 లక్షల విరాళం అందజేసిన మండలి ప్రోటెం చైర్మన్

యాదాద్రి భువనగిరి, మార్చి 30: శాసనమండలి ప్రోటెం చైర్మన్ వి. భూపాల్ రెడ్డి శనివారం యాదగిరి గుట్ట లక్ష్మీ నరసింహస్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆయనకు స్వాగతం పలికారు. పూజల అనంతరం తీర్థప్రసాదాలు అందజేసి సన్మానించారు. స్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తుల కోసం కొండపైన తాత్కాలిక షెడ్డు నిర్మాణానికి రూ. 11 లక్షల నగదును ఈవో భాస్కరరావుకు విరాళంగా అందజేశారు.

రెండు నెలల క్రితం స్వల్ప అనారోగ్యంతో బాధపడుతూ తనను సంపూర్ణ ఆరోగ్యంగా ఉంచాలని కోరుతూ స్వామివారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి మొక్కును చెల్లించేందుకు ఆలయాన్ని సందర్శించినట్లు ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట శాసనమండలి మాజీ చీఫ్ సుధాకర్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి , చైర్మన్ బంధువులు రాజేశ్వర్ రెడ్డి, తులసి రెడ్డి, మల్లిక్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, అవినాష్ రెడ్డి , నర్సింహారెడ్డి, భారతి నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పెలిమిల్లి శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జోధ్‌పూర్ లోక్‌సభ స్థానంలో నామినేషన్ దాఖలు చేసిన కేంద్రమంత్రి

హైదరాబాద్, మార్చి 30: లోక్‌సభ తొలి విడత ఎన్నికల నామినేషన్‌ల గడువు ముగియగానే ఈ నెల 28న రెండో విడత నామినేషన్‌ల ప్రక్రియ మొదలైంది. మొత్తం 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో రెండో విడత లోక్‌సభ ఎన్నికలు జరగనున్నాయి.

ఈ క్రమంలో రాజస్థాన్‌లోని జోధ్‌పూర్ లోక్‌సభ స్థానంలో కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ నామినేషన్ వేశారు.

శనివారం మధ్యాహ్నం తన సన్నిహితులు, అనుచరులతో కలిసి ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వెళ్లిన గజేంద్రసింగ్ షెకావత్.. రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. కాగా, లోక్‌సభ రెండో విడత ఎన్నికలు ఏప్రిల్ 26న జరగనున్నాయి. ఫలితాలను జూన్ 4న వెల్లడించనున్నారు.

కీలక మలుపులు తిరుగుతోన్న రాడిసన్ డ్రగ్స్ కేసు

- సెలబ్రేటీలకు క్రోమోటోగ్రఫీ పరీక్షలు

హైదరాబాద్ మార్చ్ 30 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);రాడిసన్ డ్రగ్స్ కేసు కీలక మలుపులు తిరుగుతోంది. కేసు నుంచి తప్పించుకునేందుకు ఎవరి ప్రయత్నాలు వారు చేస్తుంటే.. నిందితులను పట్టుకునేందుకు పోలీసులు తమ ప్రయత్నాలు చేస్తున్నారు. తాజాగా రాడిసన్ హోటల్ డ్రగ్స్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. పార్టీకి వెళ్లిన వారిలో డ్రగ్స్‌ను గుర్తించేందుకు క్రోమోటోగ్రఫీ పరీక్షలు నిర్వహిం చేందుకు పోలీసుల ప్రయత్నం చేస్తున్నారు. దీనికోసం కూకట్‌పల్లి కోర్టును పోలీసులు అనుమతి కోరారు. న్యాయస్థానం అనుమతి ఇవ్వకపోవడంతో పోలీసులు హైకోర్టు ను ఆశ్రయించారు. డ్రగ్స్ కేసులో నిందితులను గుర్తించేందుకు కొంతమందికి క్రోమోటోగ్రఫీ పరీక్షలు నిర్వహించేందుకు అనుమతించాలని హైకోర్టును కోరుతున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 24వ తేదీన రాడిసన్ హోటల్‌లో డ్రగ్స్ పార్టీ జరిగినట్లు పోలీసులు చెబుతున్నారు. ఈ కేసులో నిందితులుగా మొత్తం 14 మందిని గుర్తించారు. వీరిలో ముగ్గురు మాత్రమే డ్రగ్స్ తీసుకున్నట్లు నిర్ధారణ అయింది. కొంతమంది సెలబ్రిటీస్ సమయం తీసుకుని విచారణకు రావడంతో.. వారి నమూనాల్లో డ్రగ్స్ ఆనవాలు కనిపించలేదని పోలీసులు చెబుతున్నారు. వారి శరీరాల్లో డ్రగ్స్ గుర్తించేందుకు క్రోమోటోగ్రఫీ పరీక్షలు నిర్వహించాలని పోలీసులు నిర్ణయించారు. ఇప్పటివరకు తెలుగు రాష్ట్రాల్లో ఎవరికి క్రోమోటోగ్రఫీ పరీక్ష చేయనట్లు తెలుస్తోంది.గచ్చిబౌలిలోని రాడిసన్ హోటల్‌లో డ్రగ్స్ తీసుకున్న కొందరు యువకులను ఫిబ్రవరి 26వ తేదీన పోలీసులు అరెస్ట్ చేశారు. రాడిసన్ హోటల్‌లో సదరు యువకులు గ్రాండ్‌గా పార్టీ చేసుకున్నారు. వారిలో ఒక ప్రముఖ బీజేపీ నేత కుమారుడితో పాటు వ్యాపారవేత్త కుమారుడు, మరికొంతమంది సినీ రంగానికి చెందిన ప్రముఖులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. యువకులు పెద్ద ఎత్తున డ్రగ్స్ పార్టీ చేసుకుంటున్నారన్న పక్కా సమాచారంతో పోలీసులు రాడిసన్ హోటల్‌పై దాడి చేశారు. డ్రగ్స్ తీసుకున్నట్టు గుర్తించి ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద పెద్ద మొత్తంలో కొకైన్ స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత మరికొంతమంది సినీ రంగానికి చెందిన ప్రముఖులకు విచారణకు హాజరుకావాలని నోటీసులు పంపించిన విషయం తెలిసిందే.

మోతాదుకు మించి తినొద్దు!..అనారోగ్యాలకు హేతువు

సిద్దిపేట మార్చ్ 30 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: రోజు తీసుకునే ఆహారమే కదా ఎక్కువ తీసుకుంటే ఎక్కువ ఆరోగ్యంగా ఉండొచ్చు అని అనుకుంటున్నారా? అయితే డేంజర్ లో పడిపోయే అవకాశాలు ఉంటాయి. మనం ఆరోగ్యంగా అనుకునే ఆహారాలే కొన్నిసార్లు అనారోగ్యాన్ని కలిగిస్తాయని, మోతాదుకు మించి తీసుకోకూడదు అని సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి అన్నారు పాలు, టమాటా, అరటి పళ్ళు లాంటివి ఎంత ఎక్కువ తింటే అంత మంచిదని చాలామంది అనుకుంటారు. మోతాదు కన్నా ఎక్కువ వాడుతుంటారు. దీని వల్ల అనారోగ్యం వస్తుంది. ఏదైనా మితంగా తింటేనే మంచిదని, మరి ఏ ఏ పదార్థాలు మితంగా తినాలో సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి ద్వారా తెలుసుకుందాం.

పాలు

ఆరోగ్యకరమైన ఆహారంలో పాలు ఒక భాగం. వాటిని ఎంత ఎక్కువ తీసుకుంటే అంత మంచిది చేస్తాయనుకుంటారు. ముఖ్యంగా చిన్న వయసు వాళ్లకి ఎక్కువగా తాగిస్తుంటారు. అయితే వాటిని మోతాదు మించి తాగితే ఇన్ఫ్లమేషన్, ఎముకలు విరగడానికి కారణం అవుతాయి, ముఖ్యంగా మహిళలు ఈ విషయంలో జాగ్రత్త పడాలి అని సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి తెలిపారు.

కొబ్బరి నీళ్లు

అలసటగా ఉన్నా లేక ఎనర్జీ కావాలన్నా చక్కని పానీయం కొబ్బరినీళు. వెంటనే శక్తిని ఇస్తాయి. ఈ హెల్తి ఫుడ్ ని పక్కాగా తీసుకోవాలి. అయితే మోతాదు మించకుండా జాగ్రత్త పడటం మేలు. పోషకాహార నిపుణులు సూచించిన మేరకు మాత్రమే కొబ్బరి నీళ్లు తాగాలి. కొబ్బరినీళ్లు ఆరోగ్యానికి మంచివే కానీ, వీటిని మితిమీరి తీసుకుంటే మాత్రం బ్లడ్ షుగర్ లెవెల్స్, పొటాషియం లెవెల్స్ శరీరంలో చాలా పెరిగిపోతాయి. దీంతో బరువు పెరిగే అవకాశాలు ఉన్నాయని సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి అన్నారు.

అరటి పండ్లు

ఒక అరటిపండు తింటే అప్పటికప్పుడు శక్తిని పొందగలం. అరటి పండ్లు అప్పటికప్పుడు బలాన్ని చేకూర్చే దానికి ప్రతిరూపాలుగా చెప్పుకోవచ్చు. వీటిలో పొటాషియం ఎక్కువగా ఉంటుంది. అరటి పండ్లను మరీ ఎక్కువగా తింటే ముప్పు తప్పదు. వీటిని ఎక్కువగా తింటే గుండె సమస్యలు, నరాలు, కండరాల్లో సమస్యలకు కారణమవుతుందని సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి పేర్కొన్నారు.

టమాట

టమాటాలు రోజువారి వంటల్లో ఉపయోగిస్తుంటాము, వీటిలో రకరకాల పదార్థాలు తయారు చేసుకుంటాము. అయితే టేస్టీగా ఉంటుంది కదా అని ఎక్కువ మొత్తంలో టమాటాలు వాడటం చేటే. అందులో ఎక్కువ మోతాదులో ఆమ్లా స్వభావం ఉంటుంది. ఇది ఫ్రీ క్యాన్సర్ కు కారణం అవుతుంది. అందుకని టమాటాలను తగిన మోతాదులో తీసుకోవాలి. మితిమీరి తీసుకుంటే అపాయంలో పడతారని లిల్లీ మేరి అన్నారు.

పాలకూర

ఆకుకూరలు ఎక్కువగా తీసుకుంటే మంచిదే కదా అనుకుంటున్నారా? పాలకూరను మితంగా తినడం మంచిది. పాలకూరలో ఎక్కువ మోతాదులో ఆక్సలేట్ ఉంటుంది. ఇది కిడ్నీలో రాళ్లు రావడానికి కారణమవుతుంది. కాబట్టి పోషకాహార నిపుణులు సూచించిన పరిమణాములో మాత్రమే పాలకూరను ఆహారంలో ఉపయోగించుకోవాలి అని లిల్లీ మేరి తెలిపారు.

రాత్రిపూట ఇవి తినొద్దు

రాత్రిపూట నిద్ర పట్టడం లేదు అనే కారణంగా ఏదైనా తిన్నా అది కూడా మన ఆహారంలో భాగంగానే ఉంటుంది. రాత్రి సమయంలో డార్క్ చాక్లెట్లు, ఐస్ క్రీములు, ఎక్కువగా చీజ్ ఉన్న పదార్థాలు, మటన్, చికెన్ వంటి మాంసాహార పదార్థాలు, పిజ్జాలు, వరి అన్నం కూడా ఎక్కువగా తినకూడదు. అందుకే రాత్రిపూట తేలికగా జీర్ణమయ్యే మితాహారము తీసుకోవాలని సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి పేర్కొన్నారు.

55 లక్షల కోట్ల నుంచి 205 లక్షల కోట్లకు అప్పును పెంచేశారు: ప్రియాంకా గాంధీ

న్యూఢిల్లీ, మార్చి 30: బీజేపీ నేతృత్వంలోని కేంద్ర సర్కారు 14 లక్షల కోట్ల రుణం తీసుకునేందుకు ప్రయత్నాలు చేస్తోందని, ఆ ప్రతిపాదనలను కాంగ్రెస్ నేత ప్రియాంకా గాంధీ వద్రా తప్పుపట్టారు. దేశ ప్రజలను ఎందుకు అప్పుల ఊబిలోకి నెట్టివేస్తున్నారని ఆమె ప్రశ్నించారు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, ఆర్థిక సంక్షోభం పెరుగుతున్నట్లు ఆమె చెప్పారు. ఆర్థిక లోటును పూడ్చేందుకు సెక్యూర్టీలను జారీ చేసి రాబోయే ఆర్థిక సంవత్సరానికి సుమారు 14.13 లక్షల కోట్ల రుణం తీసుకోనున్నట్లు ఇటీవల బడ్జెట్ ప్రసంగంలో మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఆ విషయాన్ని ప్రియాంకా గాంధీ తన ఎక్స్ అకౌంట్‌లో ప్రశ్నించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 14 లక్షల కోట్లు అప్పు తీసుకోవాలని ఆర్థిక శాఖ ప్రతిపాదించిందని, ఎందు కోసం ఆ డబ్బు అని ప్రియాంకా ప్రశ్నించారు.

స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి 2014 వరకు దేశం చేసిన అప్పు 55 లక్షల కోట్లు మాత్రమే అని, కానీ గడిచిన పదేళ్లలో మోదీ సర్కారు ఆ రుణాన్ని 205 లక్షల కోట్లకు చేర్చినట్లు ప్రియాంకా ఆరోపించారు. అంటే మోదీ సర్కారు గత పదేళ్లలో సుమారు 150 లక్షల కోట్ల అప్పు చేసినట్లు తెలిపారు. దేశంలోని ప్రతి పౌరుడిపై 1.5 లక్షల అప్పు ఉన్నట్లు ఆమె పేర్కొన్నారు.

ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఆప్ మరో మంత్రికి ఈడీ నోటీసులు

న్యూఢిల్లీ మార్చ్ 30 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఆప్ మరో మంత్రికి ఈడీ తాఖీదులిచ్చింది. సీఎం కేజ్రీవాల్ కేబినెట్‌లో హోం, రవాణా, న్యాయశాఖ మంత్రిగా కైలాశ్ గెహ్లోట్‌కు నోటీసులు పంపింది. శనివారమే విచారణకు రావాలని అందులో స్పష్టం చేసింది. ఇదే కేసులో కేజ్రీవాల్‌ను ఈ నెల 21న ఈడీ అరెస్టు చేసిన సంగతి తెలిసిందే.గెహ్లోట్ ప్రస్తుతం నజఫ్‌గంజ్ ఎమ్మెల్యేగా ఉన్నారు. 2021-22 ఢిల్లీ మద్యం పాలసీ డ్రాఫ్ట్‌ను రూపొందించిన ప్యానల్‌లో ఆయన సభ్యుడిగా ఉన్నాడు. తన అధికార నివాసాన్ని ఆప్ కమ్యూనికేషన్ ఇన్‌చార్జ్ విజయ్ నాయర్ వాడుకోవడానికి అనుమతించాడని, అదేవిధంగా గెహ్లోట్ తరచూ ఫోన్ నంబర్లు మార్చాడని ఈడీ ఆరోపిస్తున్నది. కాగా, ఇదే కేసులో కేజ్రీవాల్ ప్రస్తుతం ఈడీ కస్టడీలో ఉన్న విషయం తెలిసిందే. ఏప్రిల్ 1 వరకు ఆయన ఈడీ పరిధిలో ఉండనున్నారు. ఇప్పటికే ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా, మాజీ మంత్రి సత్యేంద్ర జైన్, ఆప్ రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ జైలులో ఉన్నారు.

ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి: సాయి చౌదరి

-వేసవికాలంలో శీతల పానీయాలకు, ఐస్ క్రీములకు, జ్యూస్లకు దూరంగా ఉండాలి

హైదరాబాదు మార్చ్ 30 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఆరోగ్యంగా ఉంటే ఆయుధంలా పనిచేసుకొని, నిండు నూరేళ్లు జీవిస్తామని, ప్రస్తుత తరుణంలో బీపీ, షుగర్ రకరకాల జబ్బులు చిన్నవయసులోనే రావటం బాధాకరమని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని మదర్ మేరి చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ సాయి చౌదరి కోరారు.

నేడు సాయి నగర్ కాలనీలో మదర్ మేరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా మేనేజింగ్ ట్రస్టీ సాయి చౌదరి మాట్లాడుతూ వేసవికాలం లో వేసవికి విరుగుడుగా చల్లని పానీయాలు, కొబ్బరి బోండాలు తీసుకోవాలి అని ముఖ్యంగా బయటి ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి అని, ఇంట్లో తయారు చేసిన టిఫిన్, భోజనాన్ని సమయానికి తినాలి అని, ఆయిల్ ఫుడ్ కు దూరంగా ఉండాలి అని ముఖ్యముగా శీతల పానీయాలకు, ఐస్ క్రీములకు, జ్యూస్లకు దూరంగా ఉండాలి అని కోరారు.

ఆత్మరక్షణకు కరాటే దోహదపడుతుంది

-మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్
-కరాటేలో రాణించిన విద్యార్థులకు బెల్టుల ప్రధానం

రాజన్న సిరిసిల్ల, మార్చి 30:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని మహా నందీశ్వర్ మినీ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కరాటే పోటీ పరీక్షలలో సుమారు 120 మంది విద్యార్థిని, విద్యార్థులు వివిధ స్థాయి బెల్టులను సాధించినట్లు ఒకినావా స్పోర్ట్స్ కరాటే అకాడమీ సంస్థల చీఫ్ ఎగ్జామినర్ అబ్దుల్ మన్నన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్ మాట్లాడుతూ ఆడపిల్లలకు ఆత్మరక్షణ, ఆత్మస్థైర్యం, క్రమశిక్షణ, శారీరక దారుఢ్యం ఎంతైనా అవసరమని సూచించారు. ఈ యుద్ధ విద్యయొక్క ప్రాముఖ్యతను వివరించారు.

చీఫ్ ఎగ్జామినర్ అబ్దుల్ మన్నాన్ మాట్లాడుతూ కరాటే శిక్షణ వలన విద్యార్థుల్లో ఏకాగ్రత పట్టుదల ఆత్మస్థైర్యం, మానసిక ప్రశాంతత కలుగుతుంది అన్నారు. అనంతరం బింగి మహేష్ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులకు కరాటే బెల్టులను, సర్టిఫికేట్లను అందజేశారు. విద్యార్థినులు ప్రదర్శించిన కరాటే విన్యాసాలు ఆహూతులను ఆకట్టుకున్నట్లు చీఫ్ ఎగ్జామినర్ అబ్దుల్ మన్నన్ తెలిపారు. నూతనంగా మున్సిపల్ వైస్ చైర్మన్ గా ఎన్నికైన బింగి మహేష్, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన రజినీకాంత్ కు కరాటే స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంకె పల్లి ఎంపిటిసి బుర్ర లహరి-శేఖర్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్, కాంగ్రెస్ నాయకులు పీర్ మహమ్మద్, సీనియర్ కరాటే మాస్టర్లు ఆర్ విజయ్, రజినీకాంత్, దండుగల తిరుపతి, లోలోపు రాజు, దండుగల దేవరాజు, మల్లపాటి తిరుపతి, కనీ కరపు రాజ శేఖర్, విద్యార్థులతో పాటు విద్యారిణీ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఏపీ ప్రభుత్వానికి గట్టి షాక్.. వాలంటీర్లను పక్కన పెట్టాలని ఎన్నికల సంఘం ఆదేశాలు

అమరావతి, మార్చి 30: ఏపీలో అధికార వైసీపీకి ఎన్నికల సంఘం గట్టి షాక్‌నిచ్చింది. పింఛన్ల పంపిణీ నుంచి వాలంటీర్ల ను పక్కన పెట్టాలని ఆదేశాలు జారీ చేసింది. వాలంటీర్లతో నగదు పంపిణీ చేయించవద్దని చీఫ్ ఎలక్షన్ అధికారి తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. వారి వద్ద ట్యాబ్‌లను సెల్‌ఫోన్లను కోడ్ ముగిసేవరకు డిపాజిట్ చేయాలని, నగదు పంపిణీ పథకాల్లో ఉద్యోగులను వినియోగించుకోవాలని సూచించారు.

హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా కోడ్ ముగిసే వరకు టెట్ ఫలితాలు, డీఎస్సీ పరీక్షలు వాయిదా వేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేశారు. నగదు పంపిణీలో వాలంటీర్లను దూరంగా ఉంచాలని సీఎఫ్‌డీ సంస్థ కోర్టుకు వెళ్లగా ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు.

సంక్షేమ వసతి గృహం తనిఖీ

రాజన్న సిరిసిల్ల, మార్చి 30:(నేటినిజం ప్రతినిధి): రుద్రంగి మండల కేంద్రంలో ప్రభుత్వ ఎస్సీ సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి మోహన్ రెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు, వసతి గృహంలో స్టోర్ రూమ్స్, విద్యార్థులకు అందిస్తున్న వంట వస్తువులను పరిశీలించారు, అలాగే స్టాక్ రిజిస్టర్, విద్యార్థు లహాజరు రిజిస్టర్ను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు, వచ్చే విద్యా సంవత్సరం అధికంగా అడ్మిషన్లు జరిగే విధంగా వార్డెన్ కృషి చేయాలి అన్నారు, ఈ కార్యక్రమంలో వార్డెన్ రవీంద్ర స్వామి హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు క్వింటాల్ కు రూ.500 బోనస్ ప్రభుత్వం చెల్లించాలి

-పాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి

రాజన్న సిరిసిల్ల, మార్చి 30:(నేటినిజం ప్రతినిధి): రైతుల సంక్షేమం కోసం సహకార సంఘాలు పనిచేస్తున్నాయని టాక్ చైర్మన్ తిరుపతి రెడ్డి అన్నారు. శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ప్రాథమిక సహకార సంఘంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. క్వింటాల్ కు రూ. 500 బోనస్ ఇవ్వాలని సమావేశంలో తీర్మానం చేశారు. ఈ సందర్భంగా పాక్స్ చైర్మన్ ఏనుగు తిరువతిరెడ్డి మాట్లాడుతూ వేములవాడ ప్రాథమిక సహకార సంఘంలో ఇప్పటికే 3610 మంది సభ్యులుగా ఉన్నారని, సహకార సంఘంలో రైతులకు దీర్ఘ రుణాలు పంట రుణాలు బంగారంపై రుణాలు వ్యక్తిగత వ్యాపార అభివృద్ధికి రుణాలు ఇలా అనేక రుణాలను రైతులకు అందజేస్తున్నామన్నారు. ఈ ఖరీఫ్ సీజన్ నుండే రైతులకు క్వింటాలకు 500 రూపాయల బోనస్ ను ప్రభుత్వం చెల్లించాలని సమావేశంలో తీర్మానం చేసినట్టు చైర్మన్ వెల్లడించారు.

న్యాయవాది అవధూత రజినీకాంత్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక పట్ల హర్షం

రాజన్న సిరిసిల్ల, మార్చి 30:(నేటినిజం ప్రతినిధి): ఈనెల 28న గురువారం జరిగిన బార్ అసోసియేషన్ వేములవాడ ఎన్నికల్లో న్యాయవాది అవధూత రజినీకాంత్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా ఓకినవా స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఫౌండర్, కరాటే అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అబ్దుల్ మన్నాన్, జిల్లా స్పోర్ట్స్ కరాటే అకాడమీ నాయకులు ఆర్ విజయ్, కూరగాయల శ్రీనివాస్, మంగళగిరి శ్రీనివాస్, దండు గల తిరుపతి, లోలోపు రాజు, దండగల దేవయ్య, మల్లపాటి తిరుపతి, కనికరపు రాజశేఖర్, తదితరులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం రాత్రి జరిగిన కరాటే గ్రేడింగ్ టెస్ట్ లో కార్యక్రమంలో రజినీకాంత్ కు ఓకేనవా స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

బైక్‌ను ఢీకొన్న మినీ వాహనం.. ఇద్దరి మృతి..

ఆదిలాబాద్, మార్చి 30: మిని వాహనం, బైక్ ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు మృతి చెందిన సంఘటన మంచిర్యాల జిల్లా జన్నారంలో జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి.మండలంలోని రేండ్లగూడకు చెందిన దేవి సుదర్శన్(48)తన అన్న కుమారుడైన దేవి రక్షిత్(23) బైక్ పై దండేపల్లి మండలంలోని లింగాపూర్ కు ఓ పెళ్లికి వెళ్లి తిరిగి వస్తుండగా శనివారం సాయంత్రం స్థానిక పర్యవరణ అధ్యాయన కేంద్రం సమీపాన ప్రధాన రహదారిపై మిని వాహనాన్ని ఢీకొంది. దీంతో బైక్ పై ఉన్న సుదర్శన్ అక్కడికక్కడే చనిపోగా,రక్షిత్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయారు. సుదర్శన్ కు భార్య రాజేశ్వరితో పాటు ఇద్దరు కుమార్తెలు,ఓ కుమారుడున్నారు. మృతదేహాలను శవపరీక్ష నిమిత్తం లక్షెట్టిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. స్థానిక అధనపు ఎస్ఐ మృత్యుంజయ సర్కార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలి : ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

హైదరాబాద్, మార్చి 30: పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దానం నాగేంద్ర్‌పై స్పీకర్ చర్యలు తీసుకుంటే.. ఆయన భారతదేశ చరిత్రలో నిలిపోతారన్నారు. నాగేందర్ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి గెలిచారని.. ఇప్పుడు లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్నారని.. పార్టీ ఫిరాయింపులకు ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి? అంటూ ఆయన ప్రశ్నించారు.

పార్టీ ఫిరాయింపులపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత స్పీకర్‌పై ఉందని.. స్పీకర్ వెంటనే స్పందించాలని కోరారు. దానం నాగేందర్ సైతం ఓ మీడియా ఛానెల్‌తో మాట్లాడుతూ కాంగ్రెస్‌లో చేరినట్లు చెప్పారన్నారు. ఈ విషయంలో స్పీకర్‌ను కలిసేందుకు వెళ్తే అక్కడ ఎవరూ లేరని.. కేవలం అటెండర్ మాత్రమే ఉన్నారన్నారు. కార్యదర్శి వద్దకు వెళ్లినా ఎవరూ అందుబాటులోకి రాలేదని చెప్పారు. నలుగురం ఎమ్మెల్యేలం కలిసి వెళ్తే కనీనం రిప్రజెంటేషన్ సైతం తీసుకోకుంటే ఎలా? అంటూ వాపోయారు.

తమ ఫిర్యాదుపై చర్యలు తీసుకోలేని పక్షంలో కోర్టుకు వెళ్తామని స్పష్టం చేశారు.

దానం నాగేందర్‌ను వెంటనే అనర్హుడిగా ప్రకటించాల్సిందేనన్నారు. కడియం వంటి సీనియర్ నేత సైతం పార్టీని వోనం చేయడమంటే నమ్మించి గొంతుకోయడమేనన్నారు. బీఆర్ఎస్ ఆయనకు ఏం తక్కువ చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వచ్చాక ఆయనకు కేసీఆర్ ఎన్నో అవకాశాలు ఇచ్చారని.. కడియం తీరుపై ప్రజలు ఛీఛీ అంటూ కొట్టే పరిస్థితి ఉందన్నారు.

ఆయన చెప్పే నీతులు ఇవేనా? అంటూ విమర్శించారు. అన్నం తినేవారైతే ఇలా చేరని.. అన్నం తినకుండా మరొకటి తినేవాళ్లు మాత్రమే ఇలా చేస్తారంటూ విమర్శలు గుప్పించారు.

ఓటమి తట్టుకోలేక.. రాకెట్‌ను నేలకేసి కొట్టిన పీవీ సింధు..

హైదరాబాద్, మార్చి 30:మాడ్రిడ్ స్పెయిన్ మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నీలో పీవీ సింధు క్వార్టర్స్ మ్యాచ్‌లో ఓటమిపాలైంది. థాయిలాండ్‌కు చెందిన సుపనిద కేటితాంగ్ చేతిలో సింధు పరాజయం చవిచూసింది. అయితే ఓటమి తట్టుకోలేక సింధు .. గేమ్ ముగిశాక తన చేతుల్లో ఉన్న రాకెట్‌ను నేలకు కొట్టింది. ఈ ఘటనను నిర్వాహకులు సీరియస్‌గా తీసుకున్నారు. ప్రవర్తన సరిగా లేని కారణంగా.. పీవీ సింధుకు ఎల్లో కార్డు జారీ చేశారు. చైర్ అంపైర్ ఆ కార్డు జారీ చేశాడు. ప్రవర్తన సరిగా లేని షట్లర్లకు ఎల్లో కార్డు జారీ చేస్తుంటారు.ఆరో సీడ్ సుపనిద కేటితాంగ్ 24-26 21-17 22-20 స్కోరుతో వీపీ సింధుపై విజయం సాధించింది.

తొలి గేమ్ 4-8 తేడాతో వెనుకబడి ఉన్న సింధు ఆ తర్వాత తన జోరును పెంచి తొలి గేమ్‌ను 24-26 తేడాతో కైవసం చేసుకున్నది. టోర్నీ నుంచి స్పెయిన్ క్రీడాకారణి కరోలినా మారిన్ తప్పుకోవడంతో ..పీవీ సింధు టోర్నీ ఫెవరేట్‌గా నిలిచారు.

తెలంగాణలో జూనియర్ కళాశాలల విద్యాసంవత్సరం క్యాలెండర్ ఖరారు

హైదరాబాద్, మార్చి 30:రాష్ట్రంలో జూనియర్ కళాశాలల విద్యా సంవత్సరం (2024-25) క్యాలెండర్‌ను తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా మండలి ప్రకటించింది.

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ కళాశాలలకు ఈ క్యాలెండర్ అమలు అవుతుందని స్పష్టం చేసింది.

జూన్ 1 నుంచి ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరపు తరగతులు ప్రారంభమవుతాయని ఇంటర్మీడియట్ విద్యా మండలి కార్యదర్శి వెల్లడించారు.

అక్టోబర్ 6 నుంచి 13వ తేదీ వరకు దసరా సెలవులు, నవంబర్ 18 నుంచి 23వ తేదీవరకు హాఫ్ ఇయర్స్ ఎగ్జామ్స్, 2025 జనవరి 11 నుంచి 16వ తేదీ వరకు సంక్రాంతి సెలవులుంటాయని తెలిపారు

. జనవరి 20 నుంచి 25వ తేదీ వరకు ప్రీ ఫైనల్ పరీక్షలు, ఫిబ్రవరి మొదటివారంలో ప్రాక్టికల్స్ పరీక్షలు, మార్చి మొదటి వారం థియరీ పరీక్షలు జరుగుతాయని వివరించారు.

మార్చి 29వ తేదీన విద్యాసంవత్సరం క్యాలెండర్ ముగుస్తుందని పేర్కొన్నారు. 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి 31 మార్చి నుంచి మే 31వ తేదీ వరకు వేసవి సెలవులు ఉంటాయని వెల్లడించారు.

జిల్లాను డ్రగ్స్ రహితంగా మార్చుకుందాం-జిల్లా ఎస్పీ అఖిల్

రాజన్న సిరిసిల్ల, మార్చి 30:(నేటినిజం ప్రతినిధి): నేటి యువతరాన్ని డ్రగ్స్ కు దూరంగా ,చెడు వ్యాసనాలు విడి ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాల వైపు యువత ఆకట్టుకునేల తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం ఇండియా, టీడిఎఫ్ కెనడా సంయుక్తంగా డ్రగ్స్ అవేర్నెస్ కోసం యువతకు క్రికెట్ పోటీలను, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిచడం అభినందనీయం అని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. తెలంగాణను డ్రగ్స్ ఫ్రీ రాష్ట్రంగా మార్చే కార్యక్రమంలో భాగంగా యువతలో డ్రగ్స్ మహమ్మారిపై అవగాహన కల్పించేందుకు సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం మండేపల్లి గ్రామంలో తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం (టీడీడీఎఫ్) ఆధ్వర్యంలో గ్రామీణ యువతలో అవగాహన కోసం యాంటీ-డ్రగ్స్ అవగాహన క్రికెట్ టోర్నమెంట్"ను నిర్వహించారు. శనివారం రోజు నిర్వహించిన టోర్నమెంట్ ఫైనల్స్ మ్యాచ్ లో రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ టీమ్, అంకుశాపూర్ క్రికెట్ టీమ్ లు పోటీ పడగా ఆర్మ్డ్ రిజర్వ్ టీమ్ విన్నర్ గా, అంకుశపూర్ రన్నర్ గా నిలిచారు.ఫైనల్ మ్యాచ్ కి ముఖ్య అతిథి హాజరైన జిల్లా ఎస్పీ గెలిచిన వారికి సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్ గారు నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ

డ్రగ్స్ మూలంగా సమాజంలో జరుగుతున్న దుష్పరిణామాలను వివరిస్తూ మాధకద్రవ్యాల లను తరిమి కొట్టడానికి జిల్లాలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వివిధ రకాల అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని,యువత కూడా మాధకద్రవ్యాలకు దూరంగా ఉంటూ మాధకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని యువతకు పిలుపునిచ్చారు.

"యాంటి డ్రగ్ సోల్జర్ "యాప్ ను పోలీస్ శాఖ విడుదల చేసిన క్యూ ఆర్ కోడ్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవాలని, యువత తాము డ్రగ్స్ తీసుకోవద్దని ఎవరైనా తీసుకున్నట్లు తెలిస్తే యాప్ ద్వారా పోలీస్ శాఖకు సమాచారం ఇవ్వాలనీ కోరారు.

యువత డ్రగ్స్ కి దూరంగా ఉండాలని, డ్రగ్స్ సంబందించిన సమాచారాన్ని తెలంగాణ స్టేట్ యాంటీ నార్కొటిక్ బ్యూరో నెంబర్ 8712671111 ఫోన్ ద్వారా తెలియజేయాలని కోరారు. అనంతరం టీడీఎఫ్ ఇండియా అధ్యక్షుడు మట్టా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ టీఎస్-ఎన్ఏబి డైరెక్టర్ సందీప్ శాండిల్య, సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్ చొరవతో జిల్లాలో యాంటీ-డ్రగ్స్ అవగాహన క్రికెట్ టోర్నమెంట్"ను నిర్వహించాడం జరిగిందన్నారు. క్రికెట్ టోర్నమెంట్ టీడీఎఫ్ "ఆరోగ్యసేవ" ఆరోగ్య సేవా ప్రాజెక్ట్‌లో భాగం, ఇది మాదకద్రవ్యాల రహిత తెలంగాణను రూపొందించడానికి కృషి చేస్తుందన్నారు. టీడీఎఫ్ కెనడాకు ప్రాతినిధ్యం వహిస్తున్న విక్రమ్ మాట్లాడుతూక్రీడలు, సాంస్కృతిక కార్యకలాపాలు వంటి ఆరోగ్యకరమైన, నిర్మాణాత్మక కార్యకలాపాలలో యువత నిమగ్నం చేయడం ద్వారా డ్రగ్స్‌కు దూరంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

టీడీఎఫ్ ఇండియా ప్రెసిడెంట్ మట్టా రాజేశ్వర్ రెడ్డి మట్లడుతు ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించేందుకు సంస్థ కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు.

ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్పీ రాహుల్ రెడ్డి, అధనపు ఎస్పీ చంద్రయ్య,రూరల్ సిఐ సదన్ కుమార్, ఆర్ఐ యాదగిరి,

ఎస్సై సుధాకర్, టీడీడీఎఫ్ యుఎస్ఏ పాస్ట్ ప్రెసిడెంట్ మురళి చింతల్పని,టీడీడీఎఫ్ యుఎస్ఏ బోర్డ్ మెంబర్స్

శ్రీనివాస్ గిలిపిల్లి, ఇండియా జనరల్ సెక్రెటరీ వినీల్, ప్రతినిదులు చందు, చింటు, జిల్లాలోని వివిధ గ్రామాల క్రీడాకారులు, యువత పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీ మృతదేహానికి నివాళులర్పించిన మేకల మల్లిబాబు

ఖమ్మం, మార్చి 30:(నేటినిజం ప్రతినిధి): కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సతాకోటి వీరనాగులు యాదవ్ గత కొంతకాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ గుండె సంబంధిత వ్యాధితో మరణించారు. వారి భౌతిక కాయాన్ని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ కుటుంబ సభ్యులతోపాటు సందర్శించి పూల మాల వేసి నివాళులర్పించి అంత్యక్రియలో పాల్గొన్నారు. వీర నాగులు యాదవ్ మరణం తనకు వ్యక్తిగతంగా తీరని లోటు అని, నేను చేసే కార్యక్రమాలలో అనేకసార్లు నాకు సలహా ఇచ్చి తోడ్పాటు అందించిన వ్యక్తిగానే కాకుండా ముచ్చర్ల గ్రామ ప్రజలందరికి రాజకీయ పక్షపాతం లేకుండా గ్రామాన్ని అభివృద్ధి చేశారని అందరికీ తీరని శోకసముద్రం మిగిల్చారని గద్గద స్వరంతో ఆవేదన వ్యక్తం చేశారు, వారి ఆత్మకు శాంతి చేకూరాలని తెలియజేశారు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి మండలం నుండి, జిల్లా వ్యాప్తంగా సిపిఐ, టిడిపి, టి ఆర్ ఎస్ కాంగ్రెస్ పార్టీల ప్రముఖులు, అన్ని కుల సంఘాల ప్రజాసంఘాల అభిమానులు, భారీ ఎత్తున బంధువులు స్నేహితులు గ్రామ ప్రజలు అంత్యక్రియలో పాల్గొన్నారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.